ANDHRA JYOTI, Vijayawada Regd No. H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 12/226

File Copy
Director of Information & Public Relations, Vijayawada Telephone 4343

సంపుటి 9 : సంచిక 106 విజయవాడ, అక్టోబరు 17, 1968 గురువారం 6 పేజీలు : 12 పైసలు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

వర్తమానాలకు రేటు

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 334 విజయవాడ-2.

లంబాడీ దుస్తులపై పాశ్చాత్యుల మోజు

క్వెట్టా, అక్టోబర్ 16— బెలూచిస్తాన్‌లో "జెబెల్లా" అనే ఒక విధమైన లంబాడీ దుస్తులపై ఇప్పుడు పాశ్చాత్య అతివలకు మోజు పెరుగుతున్నది బెలూచిస్తాన్‌లోని పహిళలు తయారు చేసే ఈ దుస్తులు పంపవలసిందిగా ప్రపంచ ప్రఖ్యాత హాలివుడ్ తార ఎలిజబెత్ టేలర్ కోరింది వాటిని ఆమెకు విమానంలో పంపారు

"ఇండియా, నేపాల్ దేశాలను ఏ శక్తి వేరుచేయజాలదు"

అభేద్యమైన స్నేహ సహకారాలు మరింతగా పెంపొందాలని రాష్ట్రపతి ఆకాంక్ష

ఖట్మండూ ఆర్థికాభివృద్ధికి ఢిల్లీ సహాయంపై ఉభయదేశాల అధిపతుల ప్రకటనలో హామీ

ఖట్మండూ, అక్టోబరు 16—

ఇండియా, నేపాల్ దేశాలను ప్రపంచంలో ఏ శక్తీ వేరుచేయలేదని, కష్ట సుఖాలలో నేపాల్‌తో ఇండియా వుండగలదని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ నేడు పునరుద్ఘాటించారు

నేపాల్‌లో అయిదు రోజుల పర్యటన అనంతరం ఇండియా వెడుతూ రాష్ట్రపతి ఒక పత్రికా ప్రకటనలో "ఉభయ దేశాల భవిష్యత్తు ముడివడి వున్నాయి. ఈ సంబంధాలు మరింతగా బలపడగలవు" అని అన్నారు.

ఉభయ దేశాల మధ్య సహకారం ప్రగతి సాధనకు తోడ్పడ గలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు. శాంతి, సౌభాగ్యం, భద్రత, సుస్థిరత సాధనాలు ఉభయ దేశాల సహకారం మరింతగా పెంపొంద గలదని ఆశిస్తున్నట్టు ఆయన తెలిపారు.

నేపాల్ రాజు, ప్రభుత్వం, ప్రజలు ఇచ్చిన ఘన స్వాగతానికి ప్రెసిడెంట్ జాకిర్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు.

రాజు మహేంద్ర నాయకత్వాన నేపాల్ సాధిస్తున్న పురోభివృద్ధి తనను ముగ్ధుణ్ణి చేసినట్టు రాష్ట్రపతి పేర్కొన్నారు.

నేపాల్ ప్రజలకు సహాయం చేయడం ఇండియా తన విద్యుక్త ధర్మంగా భావిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

వీడ్కోలు

రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్‌కు త్రిభువన్ విమానాశ్రయం వద్ద నేపాల్ యువరాజు, మంత్రివర్గ సభ్యులు దౌత్య ప్రతినిధులు ఘనమైన వీడ్కోలు యిచ్చారు. రాష్ట్రపతి గౌరవార్థం పైనిక వందనం సమర్పించారు.

నేపాల్ రాజుకు ఆహ్వానం

ఇండియా సందర్శించవలసిందిగా రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ నేపాల్ రాజు మహేంద్రను రాణీ రత్నలను ఆహ్వానించారు.

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ నేడు పునరుద్ఘాటించారు

నేపాల్‌లో అయిదు రోజుల పర్యటన అనంతరం ఇండియా వెడుతూ రాష్ట్రపతి ఒక పత్రికా ప్రకటనలో "ఉభయ దేశాల భవిష్యత్తు ముడివడి వున్నాయి. ఈ సంబంధాలు మరింతగా బలపడగలవు" అని అన్నారు.

ఉభయ దేశాల మధ్య సహకారం ప్రగతి సాధనకు తోడ్పడ గలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు. శాంతి, సౌభాగ్యం, భద్రత, సుస్థిరత సాధనాలు ఉభయ దేశాల సహకారం మరింతగా పెంపొంద గలదని ఆశిస్తున్నట్టు ఆయన తెలిపారు.

నేపాల్ రాజు, ప్రభుత్వం, ప్రజలు ఇచ్చిన ఘన స్వాగతానికి ప్రెసిడెంట్ జాకిర్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు.

రాజు మహేంద్ర నాయకత్వాన నేపాల్ సాధిస్తున్న పురోభివృద్ధి తనను ముగ్ధుణ్ణి చేసినట్టు రాష్ట్రపతి పేర్కొన్నారు.

నేపాల్ ప్రజలకు సహాయం చేయడం ఇండియా తన విద్యుక్త ధర్మంగా భావిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

వీడ్కోలు

రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్‌కు త్రిభువన్ విమానాశ్రయం వద్ద నేపాల్ యువరాజు, మంత్రివర్గ సభ్యులు దౌత్య ప్రతినిధులు ఘనమైన వీడ్కోలు యిచ్చారు. రాష్ట్రపతి గౌరవార్థం పైనిక వందనం సమర్పించారు.

నేపాల్ రాజుకు ఆహ్వానం

ఇండియా సందర్శించవలసిందిగా రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ నేపాల్ రాజు మహేంద్రను రాణీ రత్నలను ఆహ్వానిం



విజయవాడలో కృష్ణా పుష్కరాల అయిదవరోజున స్నానం చేస్తున్న యాత్రికులు

ఖార రహిత స్థితిపై అపోలో ప్రదర్శన

కనింగ్‌హామ్, షిర్రాలు తమ క్యాబిన్ చుట్టూ 11 నిమిషాల సేపు తేలియాడుతూ విన్యాసం

కేప్ కెనెడీ, అక్టోబర్ 16—

అపోలో-7 రోదసీనౌక పోదరులు వాల్టర్ కనింగ్‌హామ్, వాలీ షిర్రా నిన్న తమ భారరాహిత్య స్థితిని ప్రదర్శించడానికి క్యాబిన్ చుట్టూ తేలియాడుతూ విన్యాసాలు జరిపగా టెలివిజన్ ద్వారా వాటిని లక్షలాది అమెరికన్‌లు తిలకించారు.

రోదసీ నౌక అమెరికామీదుగా ఎయనిస్తూ వుండగా ఈ ప్రదర్శన పదకొండు నిమిషాల సేపు జరిగింది. అపోలో యాత్రికులు ఇట్టి విన్యాసం జరపడం ఇది రెండవ పర్యాయం.

కనింగ్‌హామ్ తన లేత నీలపు "లాంగ్ జాన్" రోదసీ కోట్లు ధరించి అంతరిక్ష నౌకలోని క్యాబిన్ చుట్టూ సులభంగా తేలియాడుతూ విన్యాసం జరిపాడు అతడు ఒక సమయంలో పెన్సిల్ పోగొట్టుకొని. దాన్ని పట్టుకొనడానికి సైభాగం వరకు వెళ్ళాడు.

ప్రధాన రోదసీదారు వాలీ షిర్రా "లెస్సీ క్యాప్"ను పైభాగానికి వెళ్ళేటట్టు విడిచి పెట్టి, క్యాబిన్ అడుగు భాగం నుంచి తేలియాడడం ప్రారంభించాడు.

రోదసిలో ఎదురయ్యే ఇబ్బందులకు లోనౌతున్నప్పటికి ఉత్సాహవంతులై వున్న అపోలో యాత్రికులు కెమెరాను తమ క్యాబిన్ చుట్టూ నడపగా, నౌకలో వున్న కీలకభాగమైన కంట్రోల్ ప్యానల్, ఆహారం విల్వ చేసిన విభాగం మున్నగునవి టెలివిజన్‌లో స్పష్టంగా కనిపించాయి.

మొన్నటివలె నిన్న కూడా వాలీ షిర్రా ఒక ముద్రిత చిహ్నాన్ని ప్రదర్శించడంలో విన్యాసం మొదలైంది. అట్టి కంటె ఉన్నతమైన అపోలో గదినుంచి శుభ సందేశాన్ని స్వీకరించాలని ఆ చిహ్నం కోరుతున్నది.

"ఇది అపోలో మార్గం" అన్న విషయాన్ని వెలడించే మరొక చిహ్నంకూడా ప్రదర్శితమైంది.

అంతకుముందు గ్రౌండ్ కంట్రోలర్లు షిర్రాకు ఒక సందేశం పంపుతూ, సోమవారం ప్రదర్శనంలో చూపించిన చిత్రాలు అత్యద్భుతంగా వున్నాయని తెలిపారు మరొకసారి ప్రదర్శనం ఏర్పాటు చేయడానికి రోదసీ యాత్రికులు అమోదాన్ని పొంద గల్గినందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

షిర్రా ఇలా బదులు చెప్పాడు: "మా వద్ద ఎన్నో చిత్రాలు వున్నాయి. వాటిని చూపడానికి మేము ప్రయత్నిస్తాము."

అమెరికా మీదుగా 90 మైళ్ళ ఎత్తున వుండి ప్రయాణిస్తూ వుండగా రోదసీ యాత్రికులు అల్పాహార విందు చేయడాన్ని చూడగలమని పెక్కుమంది వీక్షకులు కుతూహలం చెందారు. కాని రోదసీ యాత్రికులు అంతకుముందే ఆహారాన్ని తీసికున్నారు.

నిన్న డాన్ ఐసెల్ ప్రధాన చోదకుని స్థానంలో ఆసీనులై వుండి. నౌకను నడుపుతుండగా హౌస్టన్‌లోని రోదసీ పరిశోధన కేంద్రంలో అయిన సలీమణి టెలివిజన్ ద్వారా తిలకించింది.

లోకంతీరు

"కృష్ణ స్నానానికి పైకట్టుకు బయల్దేరారేమండీ— సాయంత్రం ఎగ్జిబిషన్‌కి కట్టుకుందురుగాని ఇప్పుడు పంచె కట్టుకోరండి"

దాదాపు ప్రధానమైన అన్ని ప్రయోగాల సంపూర్తి

హౌస్టన్, అక్టోబరు 16— అపోలో-7 యాత్రికులు తమ ప్రధానమైన ప్రయోగాలన్నిటిని నిర్వహించినట్టు నిన్న ఇక్కడ ఫ్లయిట్ డైరెక్టర్ శ్రీ క్రాంజ్ తెలియజేశారు.

మొత్తం 20 ప్రయోగాలలో ఇంకా అరు మాత్రమే మిగిలి వున్నవి, వాటిలో ఏ ఒక్కటి విఫలమైనా తిరిగి ఇట్టియాత్రను నిర్వహించవలసిన అవసరం వుండబోదని ఆయన చెప్పారు.

అపోలో-7 యాత్రికులు పదకొండు రోజులలో జరపవలసిన 45 లక్షల మైళ్ళ యాత్రలో మూడవ వంతును పూర్తి చేసినట్టు ఆయన తెలిపారు.

అపోలో-7 రోదసీ నౌక వచ్చే మంగళవారం తిరిగి భూమిమీదకు వస్తుంది.

కేరళ రాంధాని సమీపాన గాంధి జయంతినాడు ఒక హరిజన కాలనీలో తిరువేంద్రం మేయర్‌పై దౌర్జన్యం జరిపినందుకు కాలికట్ కార్పొరేషన్ కౌన్సిల్ తీవ్ర విరసన తెలియజేసింది.

ఒలింపిక్స్ పతకాలు

మెక్సికో, అక్టోబర్ 16— ఇక్కడ జరుగుతున్న 19 వ ఒలింపిక్ క్రీడోత్సవాలలో ఇప్పటివరకు వివిధ దేశాలకు లభించిన స్వర్ణ, రజత, కాంస్య పతకాల వివరాలివి:

దేశం	స్వ	ర	కా	మొత్తం
అమెరికా	4	2	2	8
రష్యా	1	1	3	5
బ్రిటన్	1	1	1	3
హంగరీ	1	1	-	2
రుమేనియా	1	1	-	2
జపాన్	1	-	1	2
ఇరాన్	1	1	-	2
కీన్యా	1	1	-	2
ఇథియోపియా	-	1	-	1
బ్రిటన్	-	1	-	1
జమైకా	-	1	-	1
మెక్సికో	-	1	-	1
టునీషియా	-	-	1	1
ఆస్ట్రియా	-	-	1	1
హాలెండు	1	-	3	4
హాలెండు	1	0	0	1
ఆస్ట్రేలియా	1	-	1	1
పశ్చిమ జర్మనీ	-	2	-	2
స్వీడన్	-	1	-	1
అమెరికా	-	1	-	1
ఇటలీ	-	-	1	1
చెకోస్లొవాకియా	1	-	1	1

గుడివాడ రైలు ప్రమాదం

పోలీసు కుక్కలచే నలుగురు అనుమానితుల పట్టివేత

("ఆంధ్రజ్యోతి" పత్రికా)

గుడివాడ అక్టోబరు 16— గత సోమవారం రాత్రి గుడివాడ సమీపంలో రైలు పట్టాలు తొలగిన సంఘటనపై దర్యాప్తుకు నిన్న సాయంత్రం హైదరాబాద్ నుంచి పోలీసు కుక్కలు ఇక్కడకు రావింపబడినాయి.

నేరం జరిగినట్టు అనుమానింపబడుతున్న స్థలానికి సమీపంలోని మాలపల్లెలో ఈ పోలీసు కుక్కలు దురంతానికి తలపెట్టినట్టు అనుమానింపబడిన ఏడియ్య, కె. బోమయ్య ఎస్. సుధాకరరావు, పండి యేసుపాదం అనే వ్యక్తులను ఎనిగట్టగా ఆ వ్యక్తులను రైల్వే పోలీసు స్టేషనులో దర్యాప్తుకు తీసుకొనివెళ్లారు. నలుగురిలో ముగ్గురు రైల్వే ఉద్యోగులు అందులో సుధాకరరావు ఇంటి దగ్గర విషపేట్సు నట్లు దొరికాయి.

నిన్న సాయంత్రం హైదరాబాద్ నుంచి "హెచెన్, జాపీ" అనే ఈ రెండు పోలీసు కుక్కలను జీపులో నేరపరిశోధక శాఖ అధికారి శ్రీ జి. వెంకటప్పయ్యనాయుడు ఇక్కడకు తీసుకొని వచ్చారు.

ఈ రోజు ఉదయం దర్యాప్తు కోసం ఈ పోలీసు కుక్కలను రైల్వే స్టేషన్ నుంచి ఇంజనుకు ఒక పెట్టెను తగిలించి ప్రమాదస్థలికి తీసుకొని పోయారు. కొన్ని వేలమంది జనం ఈ సంఘటనను చూచారు.

అక్కడకు వెళ్ళిన వెంటనే విష ఫ్లేట్స్ తొలగించిన ప్రాంతాన్ని వాసన చూచి, అక్కడ నుంచి సమీపంలో వున్న మాల పల్లెకు పోయినాయి.

ఒక బావిదగ్గర అనుమానితులు వుండగా పోలీసు కుక్కలు పట్టుకున్నాయి

అనంతరం ఒక కుక్క వాల్గవ అనుమానితుని (తండ్రి యేసుపాదం) ఇంటికి పోయి మంచంమీద ఎరుకున్నది.

తదుపరి అతనినికూడా కస్టడీలోకి తీసుకొన్నారు.

కేసును రైల్వే చట్టంలోని 126 వ సెక్షనుకింద రిజిష్టరు చేశారు.

విజయవాడ రైల్వే పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ టి.వి.సుబ్రహ్మణ్యం రైల్వే పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. రాధాకృష్ణమూర్తి పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు.

విజయవాడ సహాయక కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ ఎన్. శ్రీహరిరావు, గుడివాడ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వి. సుబ్బారావు, విజయవాడ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. వెంకటేశ్వరరావు ప్రయాణీకుల సౌకర్యాలు చూస్తున్నారు.

ఈ రోజు సాయంత్రం రైళ్ళ రాకపోకలు యథాప్రకారం కొనసాగుతాయని రైల్వే అధికారులు తెలియజేశారు.

ఈ ప్రమాద సందర్భంలో గుడివాడ స్టేషన్ మాస్టర్ శ్రీ పి. ఎం. మురుగేశన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నారు.

దర్యాప్తు కొనసాగుతున్నది.

పనామాతో అమెరికా దౌత్య సంబంధాలు

రద్దు చేసుకొన్నట్టు విదేశాంగశాఖ ప్రకటన

వాషింగ్టన్, అక్టోబర్ 16— పనామాతో దౌత్య ఆర్థిక సంబంధాలను రద్దు చేసుకొన్నట్టు అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

పనామాలో కడచిన వారంలో జరిగిన తిరుగుబాటు దృష్ట్యా వివిధ లాటిన్ అమెరికన్ దేశాలమధ్య సంప్రతింపులు త్వరలో జరుగుతాయి.

దశ మంత్రివర్గంలో జనసంఘం కొనసాగే సమస్య

మధ్యప్రదేశ్ పార్టీ అధ్యక్షుడు శ్రీ గుప్తా వివరణ

గ్వాలియర్, అక్టోబర్ 16— కేవలం ముఖ్యమంత్రి శ్రీ జి. ఎస్. సింగ్ చేసిన వాగ్దానాల బలంపై జనసంఘం సంయుక్త విధాయక్ దళ్ మంత్రివర్గంలో వుండబోదని రాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు శ్రీ రంజీత్ గుప్తా నేడిక్కడ స్పష్టం చేశారు.

నేడిక్కడ పత్రికావిలేకరులతో శ్రీ గుప్తా మాట్లాడుతూ. లోగడ జనసంఘం ఇచ్చిన వాగ్దానాలను ముఖ్యమంత్రి శ్రీ సింగ్ పాటించలేదని అన్నారు

సంయుక్త విధాయక్‌దళ్‌ను పటిష్టం చేయడానికే తన సమయాన్నంతటిని శ్రీ సింగ్ వినియోగిస్తున్నారని, అందుకు ఆయన ఎట్టి అవినీతికర చర్యలకైనా పాల్పడుతున్నారని శ్రీ గుప్తా ఆరోపించారు,

యూనివర్శిటీ సెనెట్‌లో టీచర్లకు తగు ప్రాతినిధ్యం

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ సూచన

అహమ్మదాబాద్, అక్టోబర్ 16— యూనివర్శిటీ సెనేట్, సిండికేట్లలో కాలేజీ ఉపాధ్యాయులకు, ప్రొఫెసర్లకు సముచిత ప్రాతినిధ్య మివ్వాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖందూభాయ్‌దేశాయ్‌సూచించారు.

గుజరాత్ యూనివర్శిటీ ప్రాంతం ఉపాధ్యాయుల సంఘం వార్షిక సదస్సుకు నేటి ఉదయం ప్రారంభోత్సవంచేస్తూ ఉపాధ్యాయుల సంఖ్య పెరుగుదలకు అనుగుణంగా వారికి ప్రాతినిధ్యం వుండడంలేదని అన్నారు.

విద్యావేత్తలని పిలువబడేవాడు నిర్వహిస్తున్న విద్యా సంస్థలలో కొన్ని సందర్భాలలో ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతున్నదని శ్రీ దేశాయ్ అంగీకరించారు.

ఉపాధ్యాయులగౌరవాన్ని కాపాడడంలో యజమాని ఉద్యోగి సంబంధాలను కాపాడడంలోను వారు విఫలులౌతున్నారని కూడా శ్రీ దేశాయ్ విమర్శించారు.

ఇది గర్హనీయమైనదని, ఉపాధ్యాయులు తమ గౌరవాన్ని కాపాడుకోవడానికి ప్రమాణాలను పెంచుకొనాలని కూడా ఆయన సూచించారు.

ప్రభుత్వోద్యోగులకు సమ్మెచేసేహక్కు కలదా?

ఈ విషయమై పరిపాలనా సంస్కరణల సంఘం త్వరలో సిఫారసులు చేయనున్నదట

ఉద్యోగుల కేంద్ర కార్యాచరణ సమితి సభ్యులతో సంప్రతించనున్నట్టు శ్రీ హనుమంతయ్య వెల్లడి

శ్రీనగర్, అక్టోబర్ 16—

సమ్మెచేసే హక్కు, ఉద్యోగ విరమణ, వయస్సు మున్న గు వాటితో సహా ప్రభుత్వ సిబ్బందికి సంబంధించిన అన్ని విషయాలపైతన సిఫారసులను పరిపాలనా సంస్కరణల సంఘం త్వరలో ప్రభుత్వానికి సమర్పించనున్నది.

పరిపాలనా సంస్కరణల సంఘం చైర్మన్ శ్రీ కె. హనుమంతయ్య నేడీవిషయాన్ని పత్రికా గోష్ఠిలో వెల్లడించారు. న్యూఢిల్లీకి, బయలుదేరేముందు శ్రీ హనుమంతయ్య పత్రికాగోష్ఠి జరిపారు.

ఈ అంశంపై వివేదిక ముసాయిదాను ఇప్పటికే తయారుచేయడం జరిగిందని. న్యూఢిల్లీలో కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి కార్యవర్గ సభ్యులను, అధ్యక్షుని తాను సంప్రతించిన పిదప వివేదిక ముసాయిదాను పరిపాలనా సంస్కరణల సంఘం పరిశీలించగలదని శ్రీ హనుమంతయ్య తెలియజేశారు.

రిక్రూట్‌మెంట్, ట్రయినింగ్, ప్రొమోషన్లు, వంటి ప్రభుత్వోద్యోగుల సమస్యలను కూలంకషంగా పరిపాలనా సంస్కరణల సంఘం పరిశీలించగలదని ఆయనచెప్పారు. అయితే ఈ అంశాలన్నింటినీ జాతీయ సమగ్ర ప్రయోజనాల దృష్టితోను ఆర్థిక వ్యవస్థలోని ప్రభావం ఏవిధంగా వుండగలదన్న దృక్పథంతోను పరిశీలించగలమని ఆయన వివరించారు.

పరిపాలనా సంస్కరణ సంఘంసభ్యులు రాష్ట్రంలోవున్న నాలుగు రోజుల కాలంలోను రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు, మాజీ ప్రధాని బక్షీ ఘులాం మహ్మద్‌లతోసహా 14 మంది సాక్షులనుంచి వివరాలను సేకరించింది.

శ్రీ సాదిక్ ఇచ్చిన సాక్ష్యం నిర్భయంగాను, నిష్పాక్షికంగాను, కూలంకషంగాను వున్నదని ఆయన చెప్పారు

మొయినుద్దౌలా క్రికెట్

హైదరాబాద్, అక్టోబర్ 16— ఇక్కడ లాల్‌బహదూర్ స్టేడియంలో నేడు ప్రారంభమైన మొయినుద్దౌలా క్రికెట్ రెండవ సెమీఫైనల్ మ్యాచ్‌లో అట ముగిసేసరికి ఇండోడ్కర్ XI జట్టులను మొదటి ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్ల నష్టానికి 85 పరుగులను స్కోరుచేసింది.

అంతకు ముందుగా హైదరాబాద్ బ్లూస్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 157 పరుగులు చేసింది.

ఈ మ్యాచ్ మూడు రోజులపాటు జరుగుతుంది.

భారతీయునికి నోబెల్ బహుమతి

స్టాక్‌హోమ్, అక్టోబర్ 16— భారత దేశంలోని రాయపూర్ వాస్తవ్యుడైన డాక్టర్ హరిగోవింద ఖోరానాకు ఫిజియాలజీలోను, మెడిసిన్‌లోను 1968 సంవత్సర నోబెల్ బహుమతి మరిఇద్దరితో పాటు లభించింది.

డాక్టర్ ఖోరానా ప్రస్తుతం అమెరికాలోని విస్కాన్సిన్ యూనివర్శిటీలో పని చేస్తున్నారు.

ముగ్గురు ప్రొఫెసర్లకు సంయుక్తంగా ప్రదానం

స్టాక్‌హోమ్, అక్టోబర్ 16— మెడిసిన్‌లో 1968 వ సంవత్సరానికి నోబెల్ బహుమతి నేడుముగ్గురు ప్రొఫెసర్లకుసంయుక్తంగా ప్రధానం చేయడం జరిగింది.

ప్రొఫెసర్ రాబర్ట్ డబ్ల్యు. హోల్, ప్రొఫెసర్ హెచ్. గోవింద్ ఖొరానా, ప్రొఫెసర్ మార్షల్ డబ్ల్యు. నిరెన్‌బెర్గ్. వీరు ముగ్గురు అమెరికాకు చెందినవారే.

ఇండియాకు పశ్చిమ దేశాలఆర్థికసహాయం

ప్రస్తుత సంవత్సరంలో ప్రాజెక్టేతర ఋణాలు 375కోట్ల మేరకు లభించవచ్చునట

న్యూఢిల్లీ, అక్టోబర్ 16—

ఇండియా సహాయక దేశాల సంస్థ నుంచి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 375 కోట్ల రూపాయల మేరకు ప్రాజెక్టేతర సహాయం లభించవచ్చు.

అమెరికన్ కాంగ్రెసు విదేశ సహాయంతో తీవ్ర కోత విధించినప్పటికి 1968-69 లో తన బడ్జెటు వనరుల నుంచి ఇండియాకు 150 కోట్ల రూపాయల మేరకు సహాయం అందజేయవచ్చునని అనుకుంటున్నారు.

ఇండియా సహాయక దేశాలు ఈ వరకే 25 కోట్ల రూపాయల మేరకు ఋణ సహాయం చేసినవి.

ఇది 1968-69 లో ఇండియా ఆశించిన ఋణంలో సగం మాత్రమే.

1967-68 లో ఇండియా సహాయక దేశాలు 675 కోట్ల రూపాయల మేరకు సహాయం చేయగలమని వాగ్దానం చేసినప్పటికి ఇప్పటికి 407 కోట్ల రూపాయల సహాయానికి మాత్రమే ఒప్పందం కుదిరింది.

అమెరికన్ కాంగ్రెసు నిర్ణయం వల్ల ఇండియాకు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ చేసే సహాయంలో చాల కోత పిడింపవచ్చు.

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ఇండియాకు సహాయాన్ని అందజేయక లేకపోవడం ఇది రెండవ సంవత్సరం. 1967-68 లో కూడా ఇండియాకు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ సహాయం చేయలేదు.

అంతర్జాతీయ అభివృద్ధికి సంస్థను అమెరికా కోతను భర్తీ చేయబోదని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయికి ఈ వరకే సూచించారు.

విదేశ సహాయ కార్యక్రమంలోనేకాక పదవీవిరమణ చేయనున్న ప్రభుత్వం తలపెట్టిన పెక్కు చర్యలవల్ల కూడా వ్యతిరేక వైఖరి అవలంభిస్తున్నదని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ శ్రీ మొరార్జీ దేశాయితో చెప్పారు.

1968 అక్టోబర్ 17 గురువారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ దశమి
దశమి: ఉ॥ 11.15 ఆశ్లేష: ఉ॥ 10.19
వర్జ్యం: మ॥ 10.33 నుంచి 12.08 వరకు

• • •

1968 అక్టోబర్ 18 శుక్రవారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ ఏకాదశి
ఏకాదశి: ఉ॥ 11.01 మఘ: ఉ॥ 10 45
వర్జ్యం: సా॥ 6.39 నుంచి 8 14 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

సముచిత నిర్ణయం

ఒక సరిహద్దు రాష్ట్రంలో కల్లోలాలు-ఆందోళనలు వుండడం ఏ దేశానికైనా శ్రేయస్కరమా? పైగా, ఆ రాష్ట్రం సరిహద్దులలో వున్న దేశాలు మనపట్ల శత్రుభావంతో వున్నప్పుడు ఇది మరింత ప్రమాదకరం కాదా?

అందువల్లనే, అస్సాంలోని గిరిజనులు తమకు ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రారంభించిన ఉద్యమం కేంద్రానికి విశేషమైన ఆందోళన కలిగించింది. అస్సాం సరిహద్దులలో వున్న పాకిస్తాన్, చైనాలు మనపట్ల విద్వేష భావంతో వుండడమే కాక, అవి మన సరిహద్దులపై ప్రత్యక్ష దురాక్రమణకు కూడా పాల్పడినందున ఆ రాష్ట్రంలో శాంతిభద్రతలపట్ల కేంద్రం ప్రత్యేకమైన శ్రద్ధాసక్తులను ప్రదర్శించవలసి వచ్చింది.

అస్సాంలోని మైదాన ప్రాంతాలవారు తమను అణచివేస్తున్నారని, వారివల్ల తమ ప్రత్యేక సంస్కృతికి, తమ వ్యక్తిత్వానికి భంగం కలుగుతున్నదని భావించిన ఖాసీ, జయంతియా, గారో జిల్లాలలోని గిరిజనులు తమకొక ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆందోళన చేస్తూ వచ్చారు అయితే, రాష్ట్రం దుర్బలం కావచ్చునన్న అనుమానంతో అస్సాం ప్రభుత్వం ఈ ప్రత్యేక రాష్ట్ర నిర్మాణం పట్ల సుముఖత్వం ప్రదర్శించలేదు అందువల్ల, ఈ గిరిజనులను సంతృప్తి పరచడానికి కేంద్రప్రభుత్వం అనేక చర్యలను తీసుకొనవలసి వచ్చింది ఆ ప్రాంతాల పాలనను ప్రత్యేకంగా గవర్నర్‌కే అప్పగించింది అస్సాం మంత్రివర్గంలో గిరిజన ప్రతినిధిని నియమించి, ఆ ప్రాంతాల పరిపాలనలో ఆయన సలహాలకే ప్రాధాన్యమిస్తూ వచ్చింది.

అయినా, గిరిజనులకు సంతృప్తి కలగలేదు స్వరాష్ట్రంకోసం వీరు కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు అది వినకపోయే సరికి ప్రత్యక్ష చర్య తీసుకోగలమని బెదరించారు కూడా.

ఎన్నో ప్రతిపాదనలు, ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలించిన తరువాత అస్సాంలోని ఖాసీ, జయంతియా, గారో కొండ జిల్లాలతో స్వయం పరిపాలనా ప్రతిపత్తిగల ఒక రాష్ట్రాన్ని నిర్మించడానికి గత సెప్టెంబర్ 11వ తేదీన కేంద్రం నిర్ణయించింది

అయితే, ఈ రాష్ట్రం సమగ్రమైనట్టిది కాదు; సర్వాంగ సుందరమైనది కాదు ఇంకా దీనిలో మికిర్, ఉత్తర కాచార్ కొండ ప్రాంతాలు కూడా చేరవలసి వున్నది అప్పుడుకాని ఇది సమగ్ర రాష్ట్రం కాజాలదు

ఇంతేకాదు ఈ కొత్త రాష్ట్రానికి ప్రత్యేక మంత్రివర్గం వున్నా, అసెంబ్లీ వున్నా, అస్సాం గవర్నరే దీనికి కూడా గవర్నర్ రెండు రాష్ట్రాలకు ఒకే హైకోర్టు, ఒకే పబ్లిక్ సర్వీసు కమిషన్, ఒకే విద్యుచ్ఛక్తి బోర్డు వుంటాయి గ్రామ, పట్టణ పోలీసు దళాలపై ఈ కొత్త రాష్ట్ర మంత్రివర్గానికే అధికారం వుంటుంది కాని, మొత్తంపై శాంతి భద్రతల బాధ్యత అస్సాం ప్రభుత్వానిదే

దేశ శ్రేయస్సు దృష్ట్యా ఈ ఏర్పాటు అవసరమే, కీలకమైన దేశ సరిహద్దులలో కొత్తగా ఏర్పడుతున్న ఈ చిన్న రాష్ట్రానికి- కేవలం ఏడు లక్షల పై చిలుకు జనాభాతో, ఎనిమిదివేల చదరపు మైళ్ళ పై కాల్యంగల ఈ చిన్న రాష్ట్రానికి- మాతృరాష్ట్రంతో కొంతకాలం అనుబంధం, సమష్టి పరిపాలనా సంస్థలు వుండడం అవసరమే.

అయితే, ఇందుకు గిరిజన నాయకులు ఎంతవరకు అంగీకరించగలరన్న అనుమానాలు పొడమూపకపోలేదు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ సరికొత్త పథకం కూడా విఫలం కాగలదన్న ఆందోళన కలగకపోలేదు. కాగా, ఈ పథకంలో కొన్ని లోపాలు వున్నప్పటికీ, దాన్ని అమలు జరిపి చూడాలని మొన్న అఖిలపక్ష గిరిజన నాయకుల సభ నిర్ణయించడం ముదావహం ఇది అస్సాం గిరిజన నాయకుల రాజనీతిజ్ఞతకు, సామరస్య వైఖరికి నిదర్శనం. అస్సాంలోని గిరిజన ప్రాంతాలన్నింటికి ప్రాతిపదికన అస్సాం పునర్వ్యవస్థీకరణ పథకం సక్రమంగా అమలు జరిగి, కొత్త రాష్ట్రం అవతరించగలదని ఆశించవచ్చు.

మేము ఇంతకు పూర్వపు సంపుటాలలోనే పేర్కొన్నట్టు, ఈ కొత్త రాష్ట్రం చాలా చిన్నది; మన సరిహద్దులలో అత్యంత కీలకమైన స్థానంలో వున్నట్టిది అందువల్ల, దాని అభివృద్ధికి, పటిష్ఠతకు ఇండియా ప్రభుత్వం శాయశక్తులా సహాయపడడం అత్యంతావశ్యకం.

రాజోలిబండ ప్రాజెక్టు

రాజోలిబండ ప్రాజెక్టుపై ఆధిపత్యాన్ని కేంద్ర ప్రభుత్వం స్వీకరించాలని ఆంధ్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థన సంకుచితత్వ ప్రేరితమైనది కాదు; పొరుగు రాష్ట్రమైన మైసూరు పట్ల విద్వేషపూరితమైనది అంతకంటె కాదు ఈ ప్రాజెక్టు పూర్వాపరాలను పరిశీలిస్తే ఈ కోర్కె అత్యంత సముచితమైనదని స్పష్టం కాగలదు

ఒక నీటి పారుదల పథకం రెండు రాష్ట్రాలకు చెందినదైతే, కొన్ని చిక్కులు ఏర్పడడం సహజం. ఉదాహరణకు తుంగభద్ర కాల్వ సమస్యనే తీసుకుందాము ఈ కాల్వకు మరమ్మతులు చేయవలసి వున్నందున దాన్ని కొంత కాలం మూసివేయడం అవసరం. అయితే, ఈ కాల్వను మే లో మూసివేయాలని ఆంధ్ర ప్రభుత్వం కోరుతుండగా, డిసెంబర్‌లో మూయాలని మైసూరు ప్రభుత్వం కోరుతున్నది ఇందుకు కారణం- వ్యవసాయానికి ఆంధ్రకు డిసెంబరులో నీరు అవసరమైతే, మైసూరుకు మే నెలలో కావాలి ఈ వివాదంవల్ల తుంగభద్ర కాల్వ మూతపడకపోగా, దానివల్ల కాల్వకు తరచు గండ్లు పడడం, పంట నష్టం సంభవించడం జరుగుతున్నది

ఇలాంటిదే రాజోలిబండ సమస్య కూడా దీన్ని ఏనాడో హైదరాబాద్ ప్రభుత్వం ప్రారంభించింది రాయచూర్ జిల్లాలోని రాజోలిబండ వద్ద తుంగభద్రకు ఆనకట్ట కట్టి ఎడమ గట్టు నుంచి 89 మైళ్ళ పొడవుగల కాల్వను త్రవ్వి దానిద్వారా 92 లక్షల ఎకరాల భూమికి నీటిని సరఫరా చేయాలని వుద్దేశించారు.

కాగా, విశాం సంస్థాన విభజనవల్ల ఈ రాజోలిబండ ప్రాజెక్టు ప్రాంతం మైసూర్‌కు వెళ్ళింది అయితే, ఈ ప్రాజెక్టు ప్రాంతంలో కాని, దానివల్ల సరఫరా కాగల నీటిలో కాని అత్యధిక భాగం ఆంధ్రప్రదేశ్‌కే చెందుతుంది

ఉదాహరణకు, ఈ ప్రాజెక్టు కాల్వ పొడవు 89 మైళ్ళు అయితే, దానిలో 27 మైళ్ళు మాత్రమే మైసూరులో వున్నది. మిగిలిన కాల్వ ఆంధ్ర ప్రాంతంలోనే వున్నది అలాగే ఈ కాల్వ ఇటీవలి లెక్క ప్రకారం ఆంధ్ర ప్రాంతంలో 87 వేల ఎకరాలకు నీటిని సప్లయి చేస్తుండగా, మైసూరులో 5,900 ఎకరాలకు నీటిని అందిస్తున్నది ఒక మాటలో- ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తం పదిహేడు శతకోటి ఘనపుటడుగుల నీరు లభిస్తుండగా, దానిలో పదహారు శతకోటి ఘనపుటడుగుల నీరు ఆంధ్ర ప్రాంతంలోనే వినియోగపడుతున్నది. అందువల్ల ఇది దాదాపు ఆంధ్ర ప్రాజెక్టు అని చెప్పవచ్చు

కాని, రాజోలిబండ హెడ్‌వర్క్స్‌పై ఆధిపత్యం మైసూరు ప్రభుత్వానికి వున్నందున, ఆంధ్రప్రదేశ్ సహజంగా కొన్ని సమస్యలను ఎదుర్కొనవలసి వస్తున్నది ప్రాజెక్టు హెడ్‌వర్క్స్ తమ ప్రాంతంలో వున్నందున మైసూరు ప్రభుత్వం తుంగభద్ర కంట్రోలు బోర్డులోను, ఇతరత్రాను కొన్ని చిక్కులు కల్పిస్తున్నట్టు ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధి మొన్న ఆరోపించారు.

ఈ పరిస్థితులలో ఈ ప్రాజెక్టు హెడ్‌వర్క్స్ ఆధిపత్యాన్ని కేంద్రప్రభుత్వం స్వీకరించడం అవసరం కాదా? అందువల్ల ఈ రెండు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అనవసరమైన పొరుపులకు అవకాశం వుండదుకదా?

ఒలింపిక్ క్రీడోత్సవాల పుట్టుపూర్వోత్తరాలు

ఈ నెల అక్టోబరు 12 వ తేదీ ప్రారంభించిన 19 వ ఒలింపిక్ క్రీడోద్యమాలకు సుమారు 90 వేలకు పైగా సమావేశమైన క్రీడాభిమానుల ఆనంద కోలాహలంలో, సైనిక వందన స్వీకారంతో మెక్సికో అధ్యక్షుడు గుస్తావ్ డియాజ్ ఓర్డాజ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ దినం "అమెరికా" కనుగొనబడిన దినం. అక్టోబర్ 12 వ తేదీకి 476 సంవత్సరాలయింది. ఈ ఉత్సవ సందర్భంగా మెక్సికో నగరంలో ఒలింపిక్ ఆటలకు ప్రారంభోత్సవం జరిగింది.

మెక్సికోనగరం సముద్ర మట్టానికి 7349 అడుగుల ఎత్తున నిర్మాణం జరిగింది చక్కని వాతావరణం, చక్కని భవనాలతో నిండిన నగరం ఎంతో స్నేహ వర్తనంగా వుంటుంది.

ఒలింపిక్ ఆటల పోటీలు అక్టోబరు 12 న ప్రారంభమయి 15 రోజులవరకు కొనసాగుతాయి. సుమారు 119 దేశాలనుంచి 7600 ప్రఖ్యాత క్రీడాకారులు ఈ క్రీడోత్సవాలలో పాల్గొంటున్నారు. శాంతి చిహ్నంగా ఆరువేల పావురాలు గాలిలోనికి ఎగురవేయబడినవి. నాలుగు సంవత్సరాల కొకసారి జరిగే ఈ ఒలింపిక్ పోటీలు మెక్సికో నగరంలో ఈ సంవత్సరం జరుగుతున్నాయి.

రైతు కుటుంబానికి చెందిన 20 ఏండ్ల సుందరాంగి 'బానిలా' క్రీడాకారుల పవిత్ర జ్యోతిని స్టేడియం చుట్టూ ఉత్సాహంగా ఊరేగించింది. ఈ కార్యక్రమం అక్కడ సమావేశమైన 90వేల మంది క్రీడాభిమానులను ఉత్తేజపరచింది స్నేహ వర్తనమైనది క్రిందటిసారి టోక్యోలో జరిగిన ఒలింపిక్ పతాకాన్ని టోక్యో మేయర్ "అమోకిచే మనోడ" దోయ్యమంచి తెచ్చి మెక్సికో నగర మేయర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమం జాతీయ దుస్తులతో అలంకరించబడిన అడుగుడు జపాన్ యువతులు, అడుగుడు మెక్సికన్ యువతుల మధ్యన జరిగింది.

దుస్తులులేని క్రీడాకారులు

ఒలింపిక్ ఆటల పోటీలు క్రీస్తుకు పూర్వం 776 సంవత్సరంలో ఒక్కరోజు మాత్రమే జరిగేవి. తదుపరి ఏడు రోజులు జరిగేవి. ఈ క్రీడోత్సవాలలో అప్పట్లో పురుషులు మాత్రమే దుస్తులు లేకుండా పాల్గొనేవారు, మహిళలు ఈ క్రీడోత్సవాలు చూడడానికి అవకాశం కలిగించేవారు కాదు.

రోమన్ చక్రవర్తులు గ్రీక్ దేశాన్ని జయించిన తరువాత రోమన్ చక్రవర్తి "థియోడోసిస్" ఒలింపిక్ ఆటలకు క్రీస్తుశకం 394 సంవత్సరంలో స్వస్తి చెప్పారు. కొన్ని సంవత్సరాల పిదప ఫ్రెంచి విద్యావేత్త, పండితుడు అయిన "కోబెర్టిన్" 1894 సంవత్సరంలో ప్రపంచ క్రీడాకారుల సమావేశం ఏర్పాటు చేసి ఒలింపిక్ క్రీడోత్సవాలను పునః ప్రారంభించారు. గ్రీకులకు క్రీడోత్సవాలలో వున్న ఉత్సాహాన్ని, గౌరవాన్ని నిలబెట్టారు. ఇప్పుడు మెక్సికో నగరంలో జరిగేవి 19వ ఒలింపిక్ క్రీడోత్సవాలు.

క్రీడోత్సవాల నిర్వహణ, నియమాలు తొమ్మిది మంది సభ్యుల చేతిలో వుంటాయి, "ఇంటర్ నేషనల్ ఒలింపిక్ కమిటీ" (ఐ. ఓ. సి) అనే పేరుతో నిలువబడి 71 మంది జీవిత సభ్యత్వం కలిగిన సభ్యులచే కడు జాగ్రత్తతో నిర్వహింపబడుతున్నాయి.

విద్యావంతుడు, పండితుడు అయిన "కోబెర్టిన్" "ఆటలలో విజయం ముఖ్యం కాదు, ఆటలలో పాల్గొనడం ముఖ్య విశేషమని" అన్నారు. గతంలో ఒలింపిక్స్‌లో క్రీడోత్సవాల రికార్డులు: 1896 సంవత్సరం ఏథెన్సులో జరిగిన ఒలింపిక్ క్రీడోత్సవాలలో 285 మంది క్రీడాకారులు, 13 దేశాల నుంచి వచ్చారు. 1920 సంవత్సరం "ఆంట్వెర్ప్"లో 2543 క్రీడాకారులు 29 దేశాల నుంచి పాల్గొన్నారు.

1948 లో లండన్‌లో 4304మంది క్రీడాకారులు 59 దేశాలనుంచి వచ్చి పాల్గొన్నారు. 1964 సంవత్సరం టోక్యోలో 4826 మంది క్రీడాకారులు 94 దేశాల నుంచి వచ్చి పాల్గొన్నారు.

మెక్సికో ఒలింపిక్స్‌లో భారతీయ క్రీడాకారులు

ఈ సంవత్సరం భారతదేశం నుంచి మెక్సికో ఒలింపిక్ క్రీడోత్సవాలకు చిన్న జట్టును మాత్రం పంపారు, 18 మంది క్రీడాకారులుగల హాకీజట్టు ఇద్దరు, వ్యాయామ క్రీడాకారులు ఇద్దరు 'షూటర్స్' ఒక బాక్సర్, ఒక వెయిట్ లిఫ్టర్లు మాత్రం క్రీడోత్సవాలలో పాల్గొంటున్నారు భారతక్రీడాకారులు బంగారు పతకాన్ని సంపాదించవచ్చు.

నెల్లూరులో తంతి, తపాలా ఉద్యోగుల నిరశన దీక్ష

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, అక్టోబర్ 16— ప్రభుత్వ ప్రతీకార చర్యలకు వ్యతిరేకంగా, తమ కోర్కెల సాధనకోసం, యూనియన్ గుర్తింపు సాధించడంకోసం ఇక్కడి తంతి, తపాలా ఉద్యోగులు సుమారు 25 మంది కేంద్ర తపాలా కార్యాలయం వద్ద నేటి ఉపయం నిరశన దీక్ష ప్రారంభించారు.

యూనియన్ నాయకులలో ఒకరు మాట్లాడుతూ జట్లు వారీగా రేపు, ఎల్లుండి కూడా నిరశనదీక్ష కొనసాగించ గలరని వెల్లడించారు.

కేంద్ర టెలిగ్రాఫ్ ఆఫీసుకు చెందిన 18 మంది ఉద్యోగులు కూడా శాంతియుతంగా నిరశన దీక్ష జరుపుతున్నారు.

కావలి పట్టణంలోని అడుగుడు తపాలా ఉద్యోగులు కూడా నిరశనదీక్ష ప్రారంభించినట్టు తెలుస్తున్నది. తపాలా ఆఫీసులో పని చేస్తున్నవారు నిరశనదీక్ష సాగిస్తున్నట్టు తెలియవచ్చింది.

కేరళలో మెరాప్ ఉద్యమ వ్యాప్తి పారిశ్రామిక శాంతికి భంగం కలిగిస్తున్నదని పేర్కొంటూ దాన్ని అరికట్టడానికి దృఢమైన చర్యలు తీసికొనాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ముస్లిం లీగ్ కోరినట్టు కాలికట్ వార్త

అమెరికా సుప్రీంకోర్టు ఎలా పని చేస్తుంది?

అమెరికా సుప్రీం కోర్టు వేసవి విరామం అనంతరం అక్టోబరు ఏడున సమావేశాలు ప్రారంభించింది. క్రింది కోర్టులలో పౌరహక్కులు మొదలు వాక్స్వాతంత్ర్యం, ఎన్నికల శాసనాలు వరకు అనేక విషయాల మీద ఇచ్చిన తీర్పులపై అపీళ్ళను ఈ ఉన్నత న్యాయాసనం విని తీర్పు (తుది తీర్పు) చెప్పాలి.

ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో సోమవారం నాడు సమావేశాలను ప్రారంభించడం సంప్రదాయంగా వస్తున్నది. కోర్టు ముందుకు వచ్చే దాదాపు 1500 కేసులలో 100—200 విషయాలు వాద ప్రతివాదాలను కోర్టు విని, తుదితీర్పు ఇస్తుంది. రోజూ నాల్గు గంటలసేపు కోర్టు విచారణలు జరుగుతాయి. జూన్ నెలమధ్యలో సుప్రీమ్ కోర్టు వేసవి సెలవులు ప్రారంభం అవుతాయి.

ఈ సంవత్సరం జార్జివాలెస్ అమెరికన్ ఇండిపెండెంటు పార్టీ, అమెరికన్ లేబర్ పార్టీ ఓహియో రాష్ట్రంలో ప్రెసిడెంట్ ఎన్నిక బాలెట్ పత్రంమీద తమ అభ్యర్థుల పేర్లను ముద్రించే విషయమై పెట్టుకొన్న అపీషన్ల మీద మొదట విచారణ జరుగుతుంది, ఎన్నికలు నవంబరు 5 నే గనుక ఇది మొదట పరిష్కరించవలసిన విషయం.

ప్రధాన న్యాయమూర్తి ఎర్ల్ వారన్ కాక మిగతా న్యాయమూర్తులు వీరు: జస్టిస్ హ్యూగోఎల్.బ్లాక్, విలియమ్ ఓ డగ్లస్, జాన్ ఎం. హార్లాన్ విలియమ్ జె. బ్రెనాన్, జూనియర్, పాటర్ స్టూవర్ట్ బైరన్ ఆర్. వైట్, ఎడ్ థోర్టాన్, థర్గూడ్ మార్షల్ జస్టిస్ మార్షల్ సుప్రీమ్‌కోర్టు న్యాయమూర్తి అయిన మొదటి నీగ్రో. ప్రెసిడెంటు జాన్సన్ ఈయనను 1967 లో ఈ పదవికి నియమించారు.

సుప్రీమ్‌కోర్టు ముందుకువచ్చే కేసులలో చాలభాగం పౌరహక్కులకు, అసమానతల హక్కులకు, ఖైదీల హక్కులకు సంబంధించినవిగా ఉంటాయి. అర్కన్సస్ రాష్ట్ర పబ్లిక్ స్కూళ్ళలో చార్లెస్‌డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని బోధించరాదని ఆ రాష్ట్రం ఒక శాసనంచేసింది. సుప్రీమ్ కోర్టు ఇప్పుడు ఆ శాసనం చెల్లుతుందోలేదో చెప్పవలసి ఉన్నది. కుస్తీ పోటీల వస్తాదు కేషియస్ క్లే మిలిటరీలో చేరనిరాకరించిన విషయంలో వచ్చిన కేసు మరొక రకమైనది.

సుప్రీమ్‌కోర్టు తన ముందుకు వచ్చిన కేసులన్నిటినీ విచారించాలని లేదు క్రింది కోర్టు తీర్పు సరైనదేనని భావిస్తే విచారించకుండానే అప్పీలును త్రోసివేయవచ్చు. సుప్రీమ్‌కోర్టు విచారణకు అంగీకరించకపోతే క్రింది కోర్టుతీర్పే తుదితీర్పు.

ప్రధాన న్యాయమూర్తి ఎర్ల్ వారెన్ తన వయసు కారణంగా పదవిని విరమించగోరుతున్నారు. సెనెట్ కొత్త ప్రధాన న్యాయమూర్తి నియామకాన్ని ఆమోదించి వెంటనే తాను విరమించగలనని ప్రెసిడెంట్ జాన్సన్‌కు ఈ సంవత్సరారంభంలో తెలిపారు. ప్రెసిడెంట్ జాన్సన్ ఈ పదవికి ఏబ్ ఫోర్టాస్ పేరు ప్రతిపాదించారు. అయితే ఆ తర్వాత శ్రీ ఫోర్టాస్ అభ్యర్థనపై ఈప్రతిపాదనను ప్రెసిడెంట్ ఉపసంహరించారు.

కచ్చాతీవు దీవిపై పాక్ మంత్రి ప్రకటన

"సన్" పత్రిక వార్తపై కరాచీ హైకమిషన్ వివరణ

కొలంబో, అక్టోబర్ 16— పాకిస్తాన్ న్యాయశాఖ మంత్రి జావర్ బుందాన్ని జాఫ్నా తీసుకొని వెడుతున్న విమానం పైలట్ ఆ బృందంలోని ఒక సభ్యుని అభ్యర్థనపై కచ్చాతీవు దీవిపైగా విమానం వెడుతున్నప్పుడు తక్కువ ఎత్తులో నడిపాడని కొలంబోలోని పాకిస్తాన్ హైకమిషనర్ కార్యాలయం మొన్న అంగీకరించింది.

కచ్చాతీవు దీవిపైగా వెళ్ళాలని జావర్ ముందుగా నిర్ణయించుకొన్నట్టు మొన్న ఒక వార్తను ప్రచురించిన "సన్" పత్రికను ఉద్దేశించి ఆ కార్యాలయం పై ప్రకటన విడుదల చేసింది. ఈ దీవి భౌగోళిక పరిస్థితిని తెలుసుకొనడానికే జావర్ పైవిధంగా అభ్యర్థించాడని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

అయితే విమానం కచ్చాతీవు దీవిపైగా వెళ్ళాలని పాక్ ప్రతినిధివర్గం ముందుగా నిర్ణయించుకొనలేదని ఆ ప్రకటనలో వివరించారు,

అయితే ఆ విమానం పైలట్ ఆ దీవిని దేశభక్తి భావంతో చూపెట్టినదని జావర్ చేసిన ప్రకటన అర్థరహితమైనదని "సన్" చేసిన ప్రకటనను గురించి పాకిస్తాన్ హైకమిషన్ ప్రస్తావించలేదు.

రవీంద్ర భారతిలో నౌకా చరితం నృత్య నాటిక ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 16— సుప్రసిద్ధ నర్తకి శ్రీమతి కపిల తమబృందంతో త్యాగరాజ విరచిత "నౌకా చరితం" నృత్య నాటికను రాత్రి రవీంద్ర భారతిలో ప్రదర్శించారు.

డాక్టర్ రమేష్‌పాయ్ అధ్యక్షతన ఏర్పాటయిన నృత్య, నాటక, సంగీత సంస్థ వినోదిని సభ ప్రారంభోత్సవ సందర్భంగా ఈ ప్రదర్శన జరిగింది.

హైదరాబాద్‌లో సుప్రీం కోర్టు బెంచి

శ్రీ హిదయతుల్లాకు నచ్చజెప్పాలని న్యాయవాదుల సంఘం తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 16— నగర క్రిమినల్ కోర్టు న్యాయవాదుల సంఘం హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు బెంచి స్థాపన అవసరం గురించి ఇండియా ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లాకు నచ్చజెప్పాలని తీర్మానించింది.

ఇటువంటి బెంచి స్థాపనవల్ల దక్షిణాది రాష్ట్రాలవారు ప్రయోజనం పొందగలరని తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ నెలాఖరులో శ్రీ హిదయతుల్లా హైదరాబాద్ వస్తారు.

పుష్కర స్నానాలు

(పేజీ తరువాయి)

సాధువులకు ప్రత్యేకంగాను, ముష్టివారికి ప్రత్యేకంగాను, కుష్ఠు రోగులకు ప్రత్యేకంగాను బోజనాలు ఏర్పాటు చేశారు

సాధువులు గోవింద రామ నామస్మరణ చేస్తున్నారు ముష్టివారు ఏ రీకూ చింతలేకుండా తృప్తిగా భోజనాలు నిర్వహిస్తున్నారు.

కుష్ఠు రోగులలో కొందరు స్వామీజీని ఎదుర్కొని అన్నంపెట్టినంత కూర కూడా వుండాలని పేచీ పెట్టారు. కూర. పులుసూ, పప్పు మజ్జిగా అన్నంలో సమభాగంగా కలపవుకోవాలని స్వామిజీ చెప్పినా తిరస్కరించారు. కుష్ఠు రోగుల శిబిరాలో కొందరు కుష్ఠువారు రాళ్ళతో ఎదుర్కొనడం కూడ తాము ఎరుగుదుమని స్వామిజీ చెప్పారు.

యాచకుని మరణం

నిన్నటి రోజున శిబిరంలో ఒక యాచకునికి జబ్బుచేయగా ప్రభుత్వ ఆసుపత్రికి పంపామని, వారు చోటులేదనే కారణంగా త్రిప్పి పంపివేశారని, మార్గమధ్యలో యాచకుడు మరణించాడని స్వామిజీ తెలియచేశారు.

ఆ యాచకుని అంత్యక్రియలు స్వామీ కరుణానంద ఆధ్వర్యాన జరిగాయి.

రామదాస్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ అధిపతి తల్లి శ్రీమతి కంతిపూడి సుబ్బాయమ్మ 15 తానులు పైనుకొని స్వామిజీకి యాచకులకు ఉడుపులు విమిత్తం అందజేశారు.

ఈ శిబిరానికి విజయవాడ సబ్ కలెక్టర్ శ్రీ పి. వి. రావు సకల సౌకర్యాలు చేకూరుస్తున్నారు

రోజుకు నాలుగు బస్తాల బియ్యం ఉపయోగిస్తున్నాయి. కూరలు కాశేశ్వరరావు మార్కెట్ దోకు, చిల్లర కూరల వర్తక సంఘంవారు కంకిపాడు ఏ.డి.ఓ. ఉచితంగా సరఫరా చేస్తున్నాయి.

విజయవాడ సివిల్ సప్లయిస్ తహసిల్దార్ పుష్కరం డిప్యూటీ తాసిల్దార్ శిబిరం వద్ద అన్ని సౌకర్యాలు కలుగజేస్తున్నారు శిబిరంవద్ద ఫోను అవసరంకలదని స్వామిజీ అన్నారు.

కాశ్మీర్ సమస్యపై జయప్రకాశ్ ప్రసంగం

ఇండియా వైఖరికి అనుగుణమైనదని కాంగ్రెసు కార్యదర్శి సాదిక్ అలీ వ్యాఖ్యా

అయితే షేక్‌తో చర్చలకు అవకాశం లేకపోలేదని వివరణ

హోషియార్పూర్, అక్టోబర్ 16— శ్రీనగర్‌లో షేక్ అబ్దుల్లా ఏర్పాటు చేసిన ప్రత్యేక సదస్సులో సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కాశ్మీర్ సమస్యపై చేసిన ప్రసంగంలో ఇండియా వైఖరి ప్రతిబింబితమైనదని నిన్న రాత్రి ఇక్కడ అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ అన్నారు.

ఈ సదస్సులో జరిపిన చర్చల దృష్ట్యా కాశ్మీర్ సమస్యను పునఃపరిశీలించడానికి కాంగ్రెసు సుముఖంగా వున్నదా అన్న ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ విషయాన్ని చెప్పారు.

శ్రీ నారాయణ్ ప్రసంగంలో ఇండియా వైఖరి పునరుద్ఘాటింపబడినప్పటికీ, షేక్ అబ్దులాతో చర్చలు జరిపే అవకాశం లేకపోలేదని శ్రీ సాదిక్ అలీ అన్నారు.

కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమేనని షేక్ అబ్దుల్లా ఒప్పుకున్న పక్షంలో ఆయనను విశ్వసనీయునిగా ఎంచుకొనాలని తాను భావిస్తున్నట్టు శ్రీ సాదిక్ అలీ చెప్పారు.

"కాశ్మీర్ సదస్సు" అనవసరం

హైదరాబాద్‌లోని ముస్లిం నాయకులు మీర్జా మహమ్మద్ హసీం ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 16— షేక్ అబ్దుల్లా ఏర్పాటుచేసిన "కాశ్మీర్ సదస్సు" అనవసరమైనదని స్థానిక సెపరేటిస్టు కాశ్మీర్ ఫ్రంట్ కార్యదర్శి, రాష్ట్ర శాసన సభ్యుడు శ్రీ మిర్జా మహమ్మద్ హసీం ప్రకటించారు

20 సంవత్సరాల క్రితం కాశ్మీర్ ఇండియాలో విలీనమవుతున్న సందర్భంగా దానికి తాను అంగీకరించిన విషయం షేక్ అబ్దుల్లా మరచిపోరాదని ఆయన పేర్కొన్నారు

గత మూడు జనరల్ ఎన్నికల ద్వారా తమ నిర్ణయాన్ని కాశ్మీర్ ప్రజలు స్పష్టంగా వెల్లడి చారని కాశ్మీర్ సమస్య వారే ఖచ్చితమైన తీర్పు నిచ్చారని ఒక పత్రికా ప్రకటనలో శ్రీ హసీం తెలిపారు. ప్లెబిసైట్ ఫ్రంట్ నాయకులు కాశ్మీర్ ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా కోరడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.

బక్షీ గులాం మహమ్మద్ సూచించిన మార్గాన్ని అనుసరించి తమ శక్తియుక్తులను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని ఆయన కాశ్మీర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గ్రైండింగ్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ సంస్థాపన

ఇండియా, చెకోస్లొవాకియా సంస్థల ఒప్పందం

న్యూఢిల్లీ, అక్టోబర్ 16— అజ్మీర్‌లో గ్రైండింగ్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ఇండియా, చెకోస్లొవాకియాలు కుదుర్చుకున్న ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి.

ఇండియా మెషీన్ టూల్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. ఎన్. మల్హాన్, చెక్ కంపెనీ రెసిడెంట్ డైరెక్టర్ శ్రీ బి. జె. మౌలిస్ ఒప్పందం మీద సంతకాలు చేశారు.

ఈ ఫ్యాక్టరీలో రకమ్మిది రకాల గ్రైండింగ్ యంత్ర పరికరాలు ఉత్పత్తి అవుతాయి. అవి రైల్వే వర్క్ షాపులకు, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలకు, మెకానికల్, ఎలక్ట్రికల్, ఆటోమొబైల్ పరిశ్రమలకు ఉపయోగపడగలవు

ఈ ఫ్యాక్టరీకి మొత్తం 4.86 కోట్ల విలువైన యంత్రాలు అవసరమని అంచనా వేస్తున్నారు. వాటిలో మూడుకోట్ల విలువగల యంత్రాలు దేశంలోనే పరికరింపబడతాయి.

గుల్బర్గా వద్ద సేవా శిబిరం

అంతర్ భారతి తరపున పది రోజులపాటు ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 16— అంతర్ భారతి గుల్బర్గా కేంద్రంవారు ఒక సేవా కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. గుల్బర్గాలో యువకుల సేవా, సాంస్కృతిక శిబిరం నిర్వహిస్తున్నారు. ఎట్టి ఎత్తిపలాన్ని లెక్కచేయకుండా దేశంలో పెక్కు యువక సంఘాలు ఈ కార్యక్రమాలలో పాల్గొంటున్నాయి.

కార్యక్రమంలో పాల్గొనేవారికి ప్రయాణ ఖర్చులు, ఉచిత భోజన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయబడతాయి.

శిబిరం ఈ నెల 28 నుంచి నవంబరు నాలుగు వరకు నిర్వహింపబడుతుంది, రోజుకు ఆరు గంటల పాటు తీవ్ర శ్రమకు ఓర్చుకొనగలిగిన యువకులు కార్యక్రమంలో పాల్గొన వచ్చును. ఒక్కొక్క యువక సంఘ నుంచి అయిదు నుంచి ఎని

రొడీషియా సమస్య

కామన్స్‌కు శ్వేతపత్రం సమర్పణ

లండన్, అక్టోబరు 16— రొడీషియా సమస్య పరిష్కారానికి తాను రూపొందించిన పథకం "మంచుకొస్తున్న ప్రమాదాన్ని" తొలంగించగలదని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ విన్న కామన్స్‌కు సమర్పించిన శ్వేత పత్రంలో పేర్కొన్నారు.

ఉభయ పక్షాలమధ్య తీవ్రమైన విభేదాలున్నట్లు తాము జిబ్రాల్టర్‌వద్ద రొడీషియన్ ప్రధానితో జరిపిన సంప్రతింపులలో వెల్లడయినదని విల్సన్ శ్వేత పత్రంలో పేర్కొన్నారు.

భవిష్యత్తులో సంప్రతింపులకు అవకాశాలు లేకుండ చేయలేదని బ్రిటిష్ ప్రధాని వివరించారు. "ఇప్పుడు నిర్ణయాలు గైకొనవలసింది శాలిస్‌బరిలో" అని ఆయన తెలిపారు.

రొడీషియాలో మెజారిటి పరిపాలన ఏర్పడడానికి కొందరి అందనాల ప్రకారం పదేళ్లు కూడా పట్టవచ్చునని బ్రిటిష్ ప్రధాని అన్నారు.

ఆఫ్రికన్ నాయకుని విజ్ఞప్తి

దార్-ఎస్-సలాం, అక్టోబర్ 16— రొడీషియాలోని ఆఫ్రికన్‌లు తిరుగుబాటు జరిపి, ఆయా విముక్తికి పోరాడాలని ఆఫ్రికా విముక్త సంస్థ కార్యదర్శి జార్జి మగొంబెవిన్ని విజ్ఞప్తి చేశారు.

బ్రిటన్ బలప్రయోగం చేయడం ద్వారా రొడీషియా సమస్యను పరిష్కరించాలని, ఇతర పద్ధతుల ద్వారా రొడీషియాలోని మైనారిటీ ప్రభుత్వాన్ని ఒప్పించడం సాధ్యపడదని ఆయన అన్నారు.

మేయూడులోని గ్వాలియర్ రేయాన్స్ ఫ్యాక్టరీలో అక్టోబర్ 14 వ తేదీన అర్గురు అధికారులను కొందరు కార్మికులు అయిదు గంటలపాటు నిర్బంధించినట్లు కాలికట్ వార్త

ఇజ్రాయెల్, ఈజిప్టు విదేశాంగ మంత్రులు

ప్రధాని గౌరవార్థం యిచ్చిన విందుకు హాజరు

న్యూయార్క్, అక్టోబర్ 16— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి గౌరవార్థం ఇచ్చిన విందులో ఇజ్రాయెల్, ఈజిప్టు విదేశాంగ మంత్రులు కూడా పాల్గొన్నారు.

ఇది అపూర్వమైనదిగా పరిశీలకులు వ్యాఖ్యానిస్తూ ప్రధాని ఇందిరా గాంధిని అభినందించారు. ఇజ్రాయెల్‌ను ఆహ్వానించిన పథకము. విందులకు అరబ్ దేశాల ప్రతినిధులు హాజరుకారు. అయితే ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి ముందుగా వచ్చి ప్రధాని ఇందిరా గాంధితో మాట్లాడి వెళ్ళిపోయిన తరువాత ఈజిప్టు విదేశాంగ మంత్రి వచ్చారు.

కాలికట్‌కు సెంట్రల్ రిజర్వు పోలీసు దళం తరలింపు

తిరువేంద్రం, అక్టోబర్ 16— కాలికట్‌లోని కొన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలను కాపాడే నిమిత్తం సెంట్రల్ రిజర్వు పోలీసు దళమొకటి త్రిచూరునుంచి అక్కడికి తరలి వెడుతున్నట్టు ఇక్కడ అధికార వర్గాలు తెలియజేశాయి.

కొందరు కేంద్రోద్యోగులు మందకొడిగా పనిచేయవలసిందిగా విధేయులైనవారిపై ఒత్తిడిచేసి, భయపెడుతున్నందున ఈ చర్య అవసరమైనట్టు వారు వివరించారు.

కాలికట్‌లోని టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి నుంచి టెస్ట్రిబ్యూటింగ్ పాయింట్‌ను తొలగించి, ఉత్తరాలు వగైరాల సేకరణను నిరోధించినందున బందోబస్తును మరింత కట్టు దిట్టం చేయవలసి వచ్చినట్టు వారు ప్రకటించారు.

కేంద్రోద్యోగుల సమస్య

ఉప రాష్ట్రపతికి మహిళా ప్రతినిధివర్గం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 16— కేంద్ర ప్రభుత్వానికి, దాని ఉద్యోగులకు మధ్య వచ్చిన వివాదంలో జోక్యం కలిగించుకొని, కక్ష సాధింపు విధానంనుంచి ఉద్యోగులను కాపాడమని శ్రీమతి అరుణా అసఫాలీ నాయకత్వాన మహిళాదళం ఒకటి విన్న ఉప రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకొని విజ్ఞప్తి చేసింది.

ఉద్యోగాలనుంచి తొలగిస్తూ నోటీసులు జారీచేయబడిన సుమారు 50 వేల ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర కష్టాలలో ఉన్నాయని వచ్చే కొద్దిరోజులలో ఆ సమస్యను పరిష్కరించకపోతే, ఆ కుటుంబాలకు దీపావళి పండుగ అంటూ వుండదని ఆ ప్రతినిధి వర్గం ఉప రాష్ట్రపతికి సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో తెలియజేశారు.

ఆ ప్రతినిధివర్గంలో వంద మందికి పైగా స్త్రీలు ఉన్నారు. ఊరేగింపుగా వెళ్ళి వారు ఉప రాష్ట్రపతిని కలుసుకున్నారు.

శ్రీ కృష్ణమీనన్ విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబర్ 16— కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను నిషేధిస్తూ ఆర్డినెన్సు తీసుకురావడం ద్వారా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంపట్ల తీవ్ర అపచారం చేసిందని శ్రీ వి. కె. కృష్ణ మీనన్ మొన్న ఇక్కడ బోట్ క్లబ్‌వద్ద జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ విమర్శించారు.

ఇతర ప్రజాస్వామిక పద్ధతులద్వారా సమ్మెను విరమింపజేయగల అధికారం ప్రభుత్వానికి ఉందని, అలాంటప్పుడు ఆర్డినెన్సు జారీ చేయవలసిన అవసరం లేదని, దీనికి బదులుగా ధరల పెరుగుదలను అరికట్టడానికి ఆర్డినెన్సు ప్రభుత్వం తీసుకురావలసిందని ఆయన చెప్పారు. ఆర్థిక సమస్యలను పరిష్కరించకపోతే ప్రస్తుత సమస్యలేదీ చట్టాల ద్వారా పరిష్కారం కావన్నారు.

కార్మిక సంఘాల నాయకుల పట్ల కక్ష సాధింపువిధానం అనుసరించడం రాజ్యాంగ విరుద్ధ "నేర"మని కూడా ఆయన చెప్పారు.

దశలవారీగా నిరశన దీక్షలు

చండీఘర్, అక్టోబర్ 16— పంజాబ్, హరియానాలో అనేక కేంద్రాలలో కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల నాయకులు, కార్యవర్గ సభ్యులు దశల వారీగా మొన్నటినుంచి నిరశన దీక్ష ప్రారంభించినట్టు అంబాలాకు అందిన వార్తలను బట్టి తెలుస్తున్నది. కేంద్ర సంయుక్త కార్యాచరణ సంఘం ఆదేశాల ననుసరించి వీరు యీ పద్ధతికు పూనుకున్నారు.

అంబాలా కంటోన్‌మెంట్‌లోని పోస్టు మాస్టర్ జనరల్ కేంద్ర కార్యాలయం ముందు అఖిలభారత తంతి తపాలా శాఖ సర్కిల్ కార్యదర్శి శ్రీ కె. వి ఎస్. సూద్ విన్నటి నుంచి నిరశన దీక్ష ప్రారంభించారు.

తంతితపాలా శాఖలో కొత్త చిక్కులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 16— తంతితపాలా శాఖలో నిరాహార దీక్షలు, నిక్కీలీవు పెట్టడం, పని మానివేయడం వంటి కొత్తగా ఆందోళన ఉద్యోగులు ప్రారంభించినట్టు ఆ శాఖాధికారులు ఢిల్లీలో తెలియజేశారు.

మధ్యప్రదేశ్, మద్రాసు, ఢిల్లీలలో అనేక ప్రాంతాలలో ఉద్యోగులు పని మందగింపు కార్యక్రమం ప్రారంభించారు.

మద్రాసు రాష్ట్రంలోని తిరుపూర్‌లో కొంతమంది ఉద్యోగులు నిరాహార దీక్ష ప్రారంభించారు.

అక్టోబరు 16 వ తేదీ నుంచి "నిబంధనల మేరకు పని" ఉద్యమం ప్రారంభించాలని పశ్చిమ బెంగాల్ సంయుక్త కార్యాచరణ సమితి నిర్ణయించింది.

కక్ష సాధింపు విధానాన్ని విరమించవలసిందని నాగపూరులోని అనేకమంది కార్మిక నాయకులు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రధానికి శ్రీమతి అరుణా అసఫాలీ కేబుల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 16— కేంద్ర ప్రభుత్వోద్యోగుల వివాదాన్ని పరిష్కరించడానికి వెంటనే జోక్యం కలిగించుకోవలసిందని కోరుతూ శ్రీమతి అరుణా అసఫాలీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధికి కేబుల్ పంపించారు.

టెలిఫోను ద్వారా మంత్రివర్గ సహచరులతో మాట్లాడి, ఆ వివాదాన్ని పరిష్కరించాలని ఆమె కోరింది.

ఆ కేబుల్‌ను ఆమె న్యూయార్కుకు పంపించింది.

పనులలోకి వెళ్ళే అనేకమంది ప్రభుత్వోద్యోగులు వచ్చి నిరశన దీక్షలో వున్న నాయకులనుమొన్న పరామర్శించారు.

నాయకులను సందర్శించిన ముఖ్యులలో సంయుక్త కార్యాచరణ సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. జోషి, జబల్‌పూర్ నుంచి వచ్చిన కొందరు ఉద్యోగులుకూడాఉన్నారు.

ఫిరోజ్‌పూర్, లూధియానా, సహరాన్‌పూర్, మీరట్ ప్రాంతాల నుంచి కూడా ఉద్యోగులు వచ్చి నాయకులను పరామర్శించి వెళ్ళారు.

శ్రీ రాజేశ్వరరావు పరామర్శ

కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. రాజేశ్వరరావు, హింద్ మజ్దూర్ సభ నాయకులు నిరశన దీక్ష పూనిన నాయకులను కలుసుకొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

శ్రీ శీలభద్రయాజి విజ్ఞప్తి

సెప్టెంబరు 19 న జరిగిన లాంఛన సమ్మెలో పాల్గొన్న ఉద్యోగినుక, వారు క్షమాణ కోరినట్టయితే, వారందరిని తిరిగి పనులకు తీసుకోవాలని భారత జాతీయ వ్యవసాయ కార్మిక సమాఖ్య అధ్యక్షులు శ్రీ శీలభద్రయాజి ప్రభుత్వాన్ని కోరుతూ కలకత్తా నుంచి విన్న ఒక ప్రకటన చేశారు.

నిరశన దీక్షనుకొనసాగిస్తున్న సంయుక్త కార్యాచరణ సంఘం నాయకులకు సంఘీభావంగా అక్టోబరు 16 వ తేదీన కేంద్ర ప్రభుత్వోద్యోగు లందరూ మూకుమ్మడిగా నిరశన దీక్ష కొనసాగించడవలసిందని అఖిల భారత రక్షణ శాఖోద్యోగుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ కాన్పూర్‌లో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ విజ్ఞప్తి చేశారు.

జార్జిటౌన్ విమానాశ్రయంలో ప్రధాని ఇందిరా గాంధికి స్వాగతమిస్తున్న గుయానా ప్రధాని బర్న్హం

వచ్చే సంవత్సరంలో శిఖరాగ్ర సమావేశం

బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, సోవియెట్ విదేశాంగ మంత్రులకు ఉథాంట్ సూచన

న్యూయార్క్, అక్టోబర్ 16— వచ్చే సంవత్సరం అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా నాయకుల శిఖరాగ్ర సమావేశం జరగాలని సమితి కార్యదర్శి ఉథాంట్ నిన్న సూచించారు.

అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్‌కు, రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికోకు, బ్రిటిష్ విదేశాంగ మంత్రి మైఖేల్ స్టువర్ట్‌కు, ఫ్రెంచి విదేశాంగ మంత్రి ఎం. డెర్విక్ వ్రాసిన లేఖలలో సమితి కార్యదర్శి ఉథాంట్ ఈ ప్రతిపాదన చేశారు.

శిఖరాగ్ర సమావేశం జరగడానికిముందు నాలుగు రాజ్యాల విదేశాంగ మంత్రులు సమావేశమయి అగ్ర రాజ్యాల మధ్య ఏకాభిప్రాయంవున్న సమస్యలను పరిశీలించడానికి "ప్రత్యేక కృషి" జరగాలని కూడా ఉథాంట్ సూచించారు.

నాలుగు అగ్ర రాజ్యాల విదేశాంగ మంత్రులు సమావేశం కానవసరం లేదని ప్రాథమిక సంప్రతింపులు ప్రారంభమయిన తరువాత అనుకూలమైన సమయంలో తిరిగి చర్చలు కొనసాగించవచ్చునని ఆయన ఆ లేఖలలో వివరించారు.

నలుగురు విదేశాంగ మంత్రులలోను డీన్‌రస్క్ మినహా మిగిలినవారు తమ అభిప్రాయాలను తెలియజేశారని, వారు ఉథాంట్ ప్రతిపాదనకు "ప్రతికూలం" కాదని సమితి ప్రతినిధి వెల్లడించారు.

ఉథాంట్ ప్రతిపాదన "పరిశీలనలో వున్నది" అని అమెరికా అధికార ప్రతినిధి పేర్కొన్నారు. మంత్రుల స్థాయి సమావేశం ప్రపంచ శాంతి పట్ల ఏర్పడిన నిరాశాపూరిత వాతావరణం తొలగింపుకు దోహదకరమని ఉథాంట్ తమ లేఖలలో వివరించారు.

సమితిని మరింత పటిష్టం చేయడం, సమితి సూత్రాలపట్ల విశ్వాసం పునరుద్ఘాటన మున్నగు సమస్యలను విదేశాంగ మంత్రులు చర్చించవచ్చునని, అట్టి సమావేశం అజెండాను తాను రూపొందించగలనని కూడా ఉథాంట్ తెలిపారు.

అరబ్ ప్రజల పరిస్థితి

ఇజ్రాయెల్ ఆక్రమిత ప్రాంతంలోని అరబ్ ప్రజల పరిస్థితిని పరిశీలించడానికి ప్రత్యేక ప్రతినిధి నియామకానికి ఇజ్రాయెల్ వైఖరి అవరోధంగా వున్నదని సమితి కార్యదర్శి ఉథాంట్ నిన్న భద్రతాసంఘానికి తెలిపారు.

అరబ్ ప్రజల స్థితిగతుల పరిశీలనకు ప్రత్యేక ప్రతినిధిని పంపాలని భద్రతా సంఘం కడచిన నెల 28 వ తేదీన నిర్ణయించినది. ఆ తీర్మానం దృష్ట్యా తాను జోర్డాన్, సిరియా, ఈజిప్టు, ఇజ్రాయెల్‌కు వ్రాసిన లేఖల ప్రతులను సమితి కార్యదర్శి ఉథాంట్ నిన్న భద్రతా సంఘానికి సమర్పించారు. తాము సహకరించగలమని మూడు అరబ్ దేశాలు తెలిపాయని, అయితే అరబ్ దేశాలలోని యూదుల స్థితిగతులను కూడా పరిశీలించాలని ఇజ్రాయెల్ పట్టుబట్టిందని ఉథాంట్ ఈ సందర్భంలో సమర్పించిన వివేదికలో వెల్లడించారు.

"ప్రకాశం పంతులు మహా సాహస్రి, సంఘ సంస్కర్త"

మద్రాసులో 'ఆంధ్ర కేసరి ప్రకాశం భవన్'ను ప్రారంభిస్తూ ఉపరాష్ట్రపతి నివాళులు

మద్రాసు, అక్టోబరు 16— "దేశంలో పుట్టిన కడుసాహసవంతులైన వ్యక్తులలో ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు ఒకడు" అని ఉప రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రకాశం పంతులుగారికి నివాళులు అర్పించారు.

నేడిక్కడ చెన్నపురి ఆంధ్ర మహాసభ ఆవరణలో ఆంధ్ర కేసరి ప్రకాశం భవన్‌ను ప్రారంభిస్తూ ఆయన అలా అన్నారు.

ప్రకాశంగారు సంకుచితమైన ప్రాంతీయాభిమానం వున్నవారుకారని ఆయన దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం కోసమే పోరాడలేదని, ప్రజల ఆర్థిక పరిస్థితులను మెరుగుపర చడానికి క్రమించారని ఉప రాష్ట్రపతి అన్నారు.

న్యాయవాదిగా లాభసాటి అయిన వృత్తిని వదలివేసి సహాయ నిరాకరణోద్యమంలో ఎలా చేరింది శ్రీ గిరి వివరించారు.

ప్రకాశం పంతులు సంఘసంస్కర్త అని, సామాన్యునికి దాసుడుగా నిలచిన వ్యక్తి అని పేర్కొన్నారు.

సామ్యవాద సోవియట్ సమాజ వ్యవస్థ కొరకై దేశం ముందుకు పురోగమించడానికి గాను ఆయన ఉదాత్త దేశసేవా విధిని మనలను ప్రేరేపించగలదని ఆయన వర్ణించారు.

దేశ ఐక్యతకు భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఆటంకం కలుగరాదని శ్రీ గిరి ఉద్ఘాటించారు.

ప్రతి పౌరునికి ఈదేశం అంతా నాదే అని చాటి చెప్పుకునే హక్కువుండాలని భాషా ప్రయుక్త రాష్ట్రాలన్ని దేశ ఐక్యతకు విచ్ఛిత్తి కలుగజేస్తే "ఆ విధానాన్ని వదలడం నాకిష్టం" అని అన్నారు.

బీహారు కాంగ్రెసులో ప్రముఖ సోషలిస్టు నాయకుని ప్రవేశం

పాట్నా, అక్టోబర్ 16— ప్రముఖ సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ బసిగిత్‌రాయ్ తన సూద్రరు అనుచరుల సమేతంగా కాంగ్రెసు పార్టీలో చేరినట్టు ఇక్కడ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధి తెలియజేశారు.

ముజఫర్‌పూర్ జిల్లాలోని హాజీపూర్‌లో జరిగిన కాంగ్రెసు సభలో వారికి పార్టీ సభ్యత్వ మివ్వాలని నిర్ణయించినట్టు ఆయన చెప్పారు. ఆ సమావేశానికి దాదాపు 500 మంది కార్యకర్తలు హాజరైనట్టుకూడా ఆయన తెలిపారు.

వెల్లూరు కోటలోవున్న శ్రీ జలకంఠేశ్వరాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఆందోళన సాగిస్తున్న కమిటీ సభ్యులు ముగ్గురిని, జిల్లాస్వతంత్రపార్టీ కార్యదర్శిని అక్టోబర్ 14 వ తేదీన అరెస్టు చేశారు.

పనామాలో అంతర్యుద్ధ ప్రమాదం

పనామాసిటి, అక్టోబరు 16— మిలిటరీ పరిపాలనకు వ్యతిరేకంగా సాయుధ తిరుగుబాటు జరవవలసిందిగా పదవీచ్యుతుడైన ప్రెసిడెంట్ ఆర్నుల్‌ఫొ అరియాస్ ప్రజలకు విజ్ఞప్తి చేయడందృష్ట్యా అంతర్యుద్ధం చెలరేగే ప్రమాదం ఏర్పడింది.

మొన్నరాత్రి చెదురుమదురుగా కాల్పులు వినవచ్చాయి.

తెలంగాణా గ్రామ పటందారుల సమావేశం

ఎన్నికల నిర్వహణ తీరుకు నిరసన సూచకంగా దెలిగేట్ల వాకౌట్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 16— కేంద్ర కార్యవర్గ ఎన్నికల నిర్వహణలో అవకతవకలు, అన్యాయాలు జరిగినట్టు ఆరోపిస్తూ తెలంగాణా గ్రామ పటందారుల సమావేశంనుంచి 150 మంది ప్రతినిధులు నిరసన సూచకంగా వాకౌట్ చేశారు.

శనివారం నాడు ముగిసిన తెలంగాణా పటం దారుల సంఘ సమావేశాలకు రెండు వందల మంది ప్రతినిధులు హాజరయారు.

సంఘం అధ్యక్షులు శ్రీ రాంకిషన్ హల్ఫార్కర్ అధ్యక్షతన ప్రతినిధులు విన్న కార్యవర్గాన్ని ఎన్నుకొనవలసివున్నది.

వాకౌట్ చేసిన ప్రతినిధులు శ్రీవి.ఎస్.రావు అధ్యక్షతన సమావేశమై తెలంగాణా గ్రామ పటందారులసంఘానికి ప్రతిగా" మరొక మండలి" ఏర్పాటుచేశారు. ఈ మండలికి శ్రీ రామచంద్రరావు దేశపాండే అధ్యక్షులుగా, శ్రీయుతులు ఎస్. శ్రీనివాసరావు, వి. ఎస్. రావు ఉపాధ్యక్షులుగా శ్రీ కె. నరసింగరావు కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

మిగిలినకొంత మంది సమావేశమై రాంకిషన్ హల్ఫార్కర్ అధ్యక్షులుగా, శ్రీ జగన్మోహనరావు ఉపాధ్యక్షులుగా శ్రీ లక్ష్మీనరసింహారావు కార్యదర్శిగా కేంద్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ రామచంద్రరావు దేశపాండే వాకౌట్ గురించి పత్రికా విలేకరులకు వివరించి చెప్తూ మహబూబ్‌నగర్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, హైదరాబాద్ జిల్లాలకు చెందిన 98 మంది ప్రతినిధులు ఎన్నికల నిర్వహణలో కనిపించిన అవకతవకలను, అన్యాయాలను ఎత్తిచూపుతూ నిరసన లేఖ సంపారని, ఓటర్ల లిస్టు ప్రచురించకపోవడం. నామినేషన్ తేదీలు వగైరా తెలుపకపోవడం, సభ్యులకు తగిన సమాచారం అందించకపోవడం మొదలైన కారణాలను వారు అందులో పేర్కొన్నారని చెప్పారు.

14 సంవత్సరాలుగా సంఘం ఎన్నికలు జరపలేదని, ఇన్నాళ్ళు శ్రీ హల్ఫార్కర్ అధ్యక్షులుగాను, శ్రీ లక్ష్మీనరసింహారావు కార్యదర్శిగాను వుంటూ వచ్చారని శ్రీ దేశపాండే చెప్పారు.

కేంద్ర కార్యవర్గం ఎన్నికలకు సంబంధించిన ఈ నిరసన ప్రదర్శన మూలంగా జిల్లా, తాలూకా సంఘాల నిర్మాణం దెబ్బతినబోదని ఆయన వెల్లడించారు.

నేపాల్‌లో రహదారుల అభివృద్ధికి సహాయం

రాజుమహేంద్రకు రాష్ట్రపతి హామీ

ఖట్మండూ, అక్టోబర్ 16— నేపాల్‌లో రహదారుల అభివృద్ధికి ఇండియా మరింత సహాయాన్ని అందజేయగలదని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుస్సేన్ రాజుమహేంద్రకు హామీనిచ్చినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుస్సేన్ నేపాల్ రాజుమహేంద్రతో విన్న సంప్రతింపులు జరిపారు. కమ్యూనికేషన్స్ అభివృద్ధికి కొత్త పథకాలకు సహాయం అందజేయడం గురించి ఇండియా పరిశీలించగలదని రాష్ట్రపతి హామీనిచ్చారు.

ఉభయ దేశాల మధ్య వివాదాస్పద అంశాలులేవని ఉభయులు అంగీకరించారు. భవిష్యత్తులో తలఎత్తే స్వల్ప సమస్యలను సుహృద్భావ పూర్వకంగా సంప్రతింపులు ద్వారా పరిష్కరించుకొనాలని ఉభయులు అంగీకరించారు.

ఇండియాలోని రక్సౌల్ నుంచి 40 మైళ్ళ దూరంలో నేపాల్‌లో వున్న హెటౌడా వరకు రైలు మార్గం పొడిగింపు ప్రతిపాదనను గురించి పరిశీల గలమని రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ రాజు మహేంద్రకు హామీ నివ్వారు.

ఇండో-నేపాల్ మైత్రి సంఘం

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ ఇండో-నేపాల్ మైత్రీసంఘం సమావేశంలో ప్రసంగిస్తూ అంతర్జాతీయ సహృద్భావం పెంపుదలలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించాలని, ఉభయ దేశాల మధ్య సహకారం మరింతగా అభివృద్ధిపరచడానికి కృషి చేయగలమని ప్రతిజ్ఞ స్వీకరించాలని అన్నారు.

ఉభయ దేశాలమధ్య సహకారం గర్వకారణంగా వున్నదని, ఇదే ప్రాతిపదికపై సంబంధాలను అభివృద్ధి పరచుకొనాలని రాష్ట్రపతి అన్నారు.

రాష్ట్రపతితో నేపాల్ ప్రధాని సంప్రతింపులు

నేపాల్ ప్రధాని సూర్య బహదూర్ థాపా విన్న రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌తో సంప్రతింపులు జరిపారు.

వాణిజ్యం, రవాణా, పారిశ్రామిక అభివృద్ధి విషయాలలో ఇండియాతో ఎట్టి భేదాభిప్రాయాలు లేవని నేపాల్ ప్రధాని తెలిపారు.

టీకింగ్ రాయబారి గైర్ హాజర్

నేపాల్‌రాజు మహేంద్ర, రాజీ రత్న గౌరవార్థం రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ ఏర్పాటుచేసిన విందుకు చైనా రాయబారి కార్యాలయం అధిపతి హాజరుకాలేదు.

ఇతర దౌత్య ప్రతినిధులతోపాటు చైనా రాయబారికి కూడా ఆహ్వానం పంపినట్టు తెలుస్తున్నది.

యుగోస్లావ్ స్వాతంత్ర్యం

పరిరక్షించుకొనాలని ప్రెసిడెంట్ టిటో వివరణ

హ్యూస్టిక్, అక్టోబర్ 16— "స్వాతంత్ర్యాన్ని సర్వశక్తులను దారపోసి పరిరక్షించుకొనాలము" అని యుగోస్లావ్ ప్రెసిడెంట్ టిటో మొన్న ప్రకటించారు.

"స్వాతంత్ర్య దేశంగా వుండాలని మేము అభిలషిస్తున్నాము. శాంతి, సమానప్రతిపత్తి ప్రాతిపదికపై అన్ని దేశాలలో సంబంధాలను అభివృద్ధిపరచుకొనాలని వాంఛిస్తున్నాము" అని ఆయన అన్నారు.

పారిస్ శాంతి సంప్రతింపులు

కీలకమైన దశలో ప్రవేశించిన సూచనలు

పారిస్, అక్టోబరు 16— వియత్నాం శాంతి సంప్రతింపులు "కీలకమైన దశ"లో ప్రవేశించినట్టు సూచనలు కన్పిస్తున్నాయి.

ఈ సూచనలను ఉధృతం ఎత్తిచూపుతోని పుచ్చుకున్నప్పటికీ, వియత్నాం సమస్య పరిష్కారానికి రాజకీయ, సైనిక అంశాలను గురించి కూడా పరిశీలించడానికి సంప్రతింపులలో ప్రయత్నించవచ్చు.

వర్గీకృత ప్రకటన

టెండరు నోటీసు

నర్సిపూడి గ్రామ పంచాయతీ

తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా నర్సిపూడి గ్రామ పంచాయతీలో రాయితమ్మ చెరువుగట్లపై కొబ్బరిమొక్కలు నప్పయిచేసి నాటి వచ్చెవెళ్ళుటకు చెట్టు త్రవ్వుటకు రు. 4500 లకు యెస్టిమేటు చేయబడినది. సదరు పనికి సీలు వేసిన టెండర్లు ది. 24-10-68 సం॥ శారీఖ సాయంకాలము గం. 5-00 ల వరకు తగ్గింది సంతకముచేసిన వారిచేగాని వారిచే నియమించబడిన వారిచేగాని ఆ దేరోజు సాయంకాలము గం. 5-30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండర్లు మా ఆఫీసులో రు. 50/- ధరవతు చెల్లించిన రశీదులో జతపర్చి దాఖలు చేసుకొనవలెను. వివరములు ఆఫీసు పని చేయుకాలములో తెలిసికొనవచ్చును.

పల్లా పట్టాభిరామయ్య,
సరపంచ్.

విజయవాడ — మెకానికల్ బ్రాంచ్

టెండరు నోటీసు

ఈ దిగువ ఉదహరించబడిన లోకో షెడ్లలో 1969 జనవరి ఒకటి నుంచి 1969 డిసెంబరు 31 వరకు ఎన్నైదు నెలలపాటు ఆస్ హాండ్లింగ్ అండ్ సిండర్ ఏకింగ్ పనులకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. నిర్ణీతమైన ఫారములపైననే సీలువేసిన కవర్లలో టెండర్లు సమర్పించాలి. ఈ ఫారములను డివిజనల్ సూపరింటెండెంట్ (మెకానికల్) సౌత్ సెంట్రల్ రైల్వే, విజయవాడవారివద్ద నుంచి టెండరు ఫారములు ఖరీదుకు గాను డివిజనల్ పే మాస్టర్, సౌత్ సెంట్రల్ రైల్వే, విజయవాడ నుంచి పొందిన రసీదును చూపించినపుడే టెండరు ఫారములు పొందవచ్చును. ఏ పరిస్థితులలోను ఆ అయిదు రూపాయలు వాపసు చేయబడదు.

3. క్రింద ఉటంకించబడిన షెడ్డుకు ఎదురుగా హాండిల్ చేయవలసిన రమారమి ప్రమాణము, టెండరు సుమారు ధర, టెండర్లు రెమిట్ చేయవలసిన ఎర్నెస్టు సొమ్ము ఉదహరించబడినది. డివిజనల్ పే మాస్టర్, సౌత్ సెంట్రల్, రైల్వే విజయవాడ వారికి 1968 నవంబరు 8 వ తేదీ సాయంత్రం మూడు గంటలకు ఎర్నెస్టు సొమ్ము చేరాలి.

వ. నెం.	షెడ్డు పేరు	కావలసిన ఎర్నెస్టు సొమ్ము	హాండిల్ చేయవలసిన అషస్ రమారమి ప్రమాణం ఘనపు మీటర్లలో	టెండరు సుమారు సంవత్సరపువిలువ	కంట్రాక్టు కాలం
		రు.	చె. మీ.	రు.	
1.	సంధ్యాల	325/-	20,000	6,450	1-1-69 నుంచి 31.12-69 వరకు.
2.	జాదేవల్లి	145/-	3,105	2,910	

4. టెండర్లను 1968 నవంబరు 11వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ముందుగా డివిజనల్ సూపరింటెండెంట్ (మెకానికల్), సౌత్ సెంట్రల్ రైల్వే, విజయవాడకు అందాలి.

5. టెండరు ఫారములకై పంపిన మనియార్డర్లు 1968 నవంబరు 2 తరువాత డివిజనల్ పే మాస్టరుచే స్వీకరించబడవు. స్వయంగా ఫారాలను కొనదలచిన టెండరుదారులు ఫారము ధరకు సరైన మొత్తాన్ని డివిజనల్ పే మాస్టర్, సౌత్ సెంట్రల్ రైల్వే, విజయవాడకు నవంబరు 7 వ తేదీ సాయంత్రం మూడుగంటలకు రెమిట్ చేయవలయును.

6. టెండరుతోపాటు తాత్కాలిక్ ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్స్ సర్టిఫికెట్, పాన్సెన్సీ సర్టిఫికెట్టు జతపరచకపోయిన యెడల పరిశీలించబడవు.

7. టెండర్లను 1968 నవంబరు 11 వ తేదీ సాయంత్రం 3 గంటలకు టెండరుదార్లు లేక వారి ప్రతినిధుల ఎదుట డివిజనల్ సూపరింటెండెంట్ (మెకానికల్), సౌత్ సెంట్రల్ రైల్వే, విజయవాడ వారి కార్యాలయంలో తెరువబడును. డివిజనల్ సూపరింటెండెంట్ వారికి ప్రతి టెండరునుగాని లేక ఏ కొన్నింటిని అయినాగాని ఏ కారణములు చెప్పకుండా తిరస్కరించే అధికారం వున్నది.

డివిజనల్ సూపరింటెండెంట్,
ఆఫీస్ ఆఫ్ ది డివిజనల్ సూపరింటెండెంట్
(మెకానికల్) విజయవాడ.

విజయవాడ,
10-10-1968.

మిరప పంటలకు ఇంతకు ముందులేని సరిక్రొత్త రకమైన రక్షణ!



టాటా కెమికల్స్ ఉత్పత్తి

రోగోర్ మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమిసంహారిణి

రోగోర్, అనేక పంటలకు ఇంతకుముందులేని సరిక్రొత్త రకమైన రక్షణ నిస్తుంది. ఆకులు, వేళ్ళ ద్వారా అది పీల్చుకోబడి మొక్క యొక్క పసరు ప్రవాహములోకి చేరుతుంది. అక్కడ అది రెండు వారములు వుంటుంది. ఈ సమయంలో మొక్క యొక్క పసరు త్రాగే ఏ చీడ క్రిములైనా నశిస్తాయి. రోగోర్ సురక్షితమైన క్రిమి సంహారిణి—మనుష్యులకు హానికరమైనది కాదు.

టాటా కెమికల్స్ ఇండస్ట్రీస్ అత్యంత విస్తృతమై, అత్యధిక ప్రభావమైన క్రిమి సంహారిణులను చేయుదురని భారతీయ వ్యవసాయదారులకు పూర్తిగా తెలిసిన విషయమే. భారం చేతములో రోగోర్‌ను తయారు చేయుటకు వారు క్రొత్త ఫ్యాక్టరీని నిర్మించారు.

రోగోర్ వాడండి—మొట్టమొదటి భారతీయ సిస్టమ

మధ్యప్రదేశ్ సంక్షోభం

సింగ్ మంత్రివర్గం కొనసాగింపు సమస్య

24న ఢిల్లీలో జనసంఘం నాయకులతో ముఖ్యమంత్రి, రాజమాత ప్రభృతుల చర్చలు

భోపాల్, అక్టోబర్ —16

మిశ్రమ మంత్రివర్గం కొనసాగింపుకు సంబంధాలు, సంయుక్త విధాయక దళ "భావి కార్యక్రమాన్ని" నిర్ణయించే నిమిత్తం ముఖ్యమంత్రి శ్రీ జి ఎస్. సింగ్ రాజమాత విజయరాజె సింధియాలతోసహా సంయుక్త విధాయక్‌దళ్ నాయకులు ఈ నెల 24 వ తేదీన ఢిల్లీలో జనసంఘం అగ్రనాయకులతో చర్చలు జరుపుతారు

కాంగ్రెసు నుంచి వైదొలగి వచ్చినవారి సమావేశం ముగిసిన తరువాత నేటి రాత్రి తిరిగి సమన్వయ సంఘం తన చర్చలను కొనసాగింపగలదు.

ఈ నెల 24 వ తేదీన ఢిల్లీలో జనసంఘం అగ్రనాయకులతో "మిశ్రమ మంత్రివర్గం" భవితవ్యం విషయమై సంయుక్త విధాయక్‌దళ్ నాయకులు చర్చలు జరపనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ జి ఎస్. సింగ్ నేటి రాత్రి ఇక్కడ సమన్వయ సంఘం సమావేశం ముగియగానే తెలియజేశారు

సంయుక్త విధాయకదళ్, సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకులు కూడా ఈ చర్చలలో పాల్గొనగలరని ఆయన తెలియజేశారు.

మధ్యప్రదేశ్ మిశ్రమ ప్రభుత్వం భవితవ్యం గురించి ఢిల్లీలోని ఎస్. ఎస్. పి. కేంద్ర నాయకులతో కూడా దళ్ నాయకులతో చర్చలు జరపగలరని ఆయన తెలిపారు

24 వ తేదీన ఢిల్లీలో చర్చలు జరపాలని నేడు సమన్వయ సంఘం సమావేశంలో నిర్ణయించారు.

సంయుక్త విధాయక్‌దళ్ కొనసాగగలదన్న ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.

జనసంఘం వైఖరి దృష్ట్యా, మిశ్రమ ప్రభుత్వానికి ప్రమాదం వాటిల్లగలదా అని ప్రశ్నించగా "సంక్షోభం తొలగినట్టు కాను భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

యునైటెడ్ ఫ్రంట్ నుంచి నిష్క్రమించాలని జనసంఘం నిర్ణయించుకొన్నదని తాను భావించలేదని ఆయన వివరించారు.

మంత్రివర్గంలో మాజీ కాంగ్రెసు నాయకులనుంచి వేర్వేరుగా రాజీనామాలేఖలు తనకు అందినట్టు ఆయన చెప్పారు.

రాజీనామాలను ఏమి చేయదలచుకొన్నారని ప్రశ్నించగా. "ఏమీ చేయబోను" అని ఆయన అన్నారు. పార్టీలనుంచి వైదొలగి వచ్చినవారు "అధికారం కోసం" ప్రాకులాడడం లేదని స్పష్టపరచినవని శ్రీసింగ్ ఉద్ఘాటించారు.

రాజమాత వివరణ

మిశ్రమ ప్రభుత్వానికి చెందిన కనీస కార్యక్రమం అమలు విషయంలో కనీసం కొంతయినా పురోభివృద్ధివున్నట్టు చూపడానికి ముఖ్యమంత్రి శ్రీ జి. ఎస్. సింగ్‌కు ఎదిరోజులు వ్యవధినిచ్చినట్టు సంయుక్త విధాయక్‌దళ్ నాయకురాలు శ్రీమతి విజయరాజెసింధియా నేటిరాత్రి పత్రికలవారికి వెలడించారు

ప్రధాని స్వదేశం పయనం

నేడే న్యూఢిల్లీ రాక

న్యూయార్క్, అక్టోబర్ 16— ప్రధాని శ్రీమతి గాంధి ఇందిరానేటి రాత్రి ఇక్కడ నుంచిఎయిర్ ఇండియా 707జెట్‌యింగ్ విమానంలో స్వదేశానికి బయలు దేరారు.

ఎనిమిది లాటిన్ అమెరికన్ దేశాలను సందర్శించిన తరువాత ఆమె మొన్న సమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగించారు.

అదే విమానంలో పంద మంది అమెరికన్ శాంతి దళం వలంటీర్లు కూడా ఇండియా వస్తున్నారు.

ప్రధాని ఇందిరాగాంధి ప్రయాణం చేస్తున్న విమాన లండన్. ఫ్రాంక్‌ఫర్ట్, బిరూట్‌లలో ఆగుతుంది ఆమె రేపు ఉదయం 7.20 గంటలకు న్యూఢిల్లీకి వస్తారు.

చిన్న కార్ల ఫ్యాక్టరీ స్థాపన పథకాలు

కేంద్ర మంత్రిత్వశాఖతో ప్లానింగ్‌కమిషన్ సంప్రతింపులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 16 — పబ్లిక్ రంగంలో స్థాపించదలచిన చిన్న కార్ల ఫ్యాక్టరీ ప్రాజెక్టు వివిధాంశాలపై వివరణలను కోరుతూ ప్లానింగ్ కమిషన్ ప్రస్తుతం కేంద్రప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నది.

పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖ చిన్నకార్ల ఫ్యాక్టరీ సంస్థాపనకు వచ్చిన పెక్కు పథకాలను ప్లానింగ్ కమిషన్‌కు విపారసు చేసింది. జపనీస్, ఫ్రెంచి ఆటోమొబైల్ కంపెనీల నుంచి మాత్రమే కాక యుగోస్లావియానుంచి కూడా సహకారాన్ని కోరుతున్న పథకాలు వాటిలో కలవు.

సాబా సమస్య

పిలిప్పైన్స్‌కు ఎట్టి హక్కు లేదని ప్రధాని టుంకు వివరణ

కౌలాలంపూర్, అక్టోబర్ 16—సాబాపై పిలిప్పైన్‌కు ఎట్టి హక్కులేదని స్పష్టపరచే తీర్మానాన్ని మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్ పార్లమెంటులో నిన్న ప్రతిపాదించగా సభలో అన్ని వర్గాలవారు ఏకగ్రీవంగా బలపరిచారు.

మలేసియా ప్రాదేశిక సమగ్రతను సర్వత్రా ప్రతిపత్తిని పరిరక్షించగలమని ఆ తీర్మానం పునరుద్ఘాటించింది.

"మాకు చెందిన భూభాగాన్ని తమ భూభాగంగా ఫిలిప్పైన్స్ బిల్లును ఆమోదించడం అక్రమ చర్యగా శ్రీ టుంకు వివరించారు.

యుద్ధానికి వాలంటీర్లను సమీకరించగలమని ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ టాన్ ప్రకటించారు.

మలేసియా ఎట్టి పరిస్థితినైన ఎదుర్కొనడానికి సిద్ధంగా వుండాలని ప్రధాని టుంకు హెచ్చరించారు.

బట్మండూలో మృతవీరుల స్మారక చిహ్నంపై రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ పుష్పగుచ్ఛాన్ని ఉంచినప్పటి చిత్రం

నేపాల్ అభివృద్ధికి ఇండియా సహకారం

ఖట్మండూ విందులో భారత రాష్ట్రపతి హామీ

ఖట్మండూ, అక్టోబర్ 15—

నేపాల్ అభివృద్ధికి, పురోగతికి ఇండియా శాయశక్తులా తోడ్పడగలదని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ నేడు హామీ నిచ్చారు,

నేపాల్ రాజు మహేంద్ర, రాణి రత్న గార్ల గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ, ఇండియా అభివృద్ధికి విదేశ సహాయం అవసరమైనప్పటికి, నేపాల్‌కు సాధ్యమైనంత మేరకు సహాయం చేయగలదని ఆయన అన్నారు.

ఇండియా, నేపాల్‌లు రెండూ ప్రపంచంలో సుస్థిర శాంతి నెలకొనాలని అభిలషిస్తున్నవని, అన్ని దేశాల ప్రజలు సౌభాగ్యంతో వర్ధిల్లాలని కోరుతున్నవని డాక్టర్ జాకిర్ హుస్సేన్ చెప్పారు.

ప్రపంచంలో బీదవారి, వెనుకబడిన ప్రజల పురోభివృద్ధికి, ఆధునిక శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించాలని ఇండియా, నేపాల్‌లు రెండు అభిలషిస్తున్నారని ఆయన చెప్పారు.

మారణాయుధాలనుంచి ప్రపంచానికి రక్షణ లభించగలదన్న ఆశాభావాన్ని భారత రాష్ట్రపతి వ్యక్తంచేశారు.

ప్రపంచంలో ఏ దేశం తన ఆధిక్యతను మరొక దేశంపై రుద్దడానికి ప్రయత్నించనప్పుడు మాత్రమే నిజమైన శాంతియుత సహజీవనం సాధ్యమని ఆయన అన్నారు.

ప్రపంచంలో అన్ని దేశాల ప్రజలు ఐకమత్యంతో వున్నప్పుడు మాత్రమే ప్రపంచం ఐకమత్యంగా వుండగలదని ఆయన అన్నారు.

ప్రపంచంలో సంఖ్యాపరమైనదేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు పూర్తి సహాయం అందజేసినప్పుడు మాత్రమే సౌభాగ్యవంతమైన ప్రపంచం నెలకొనగలదని ఆయన స్పష్టం చేశారు.

తమపట్ల అపారమైన అభిమానాలు చూపిన నేపాల్ రాజుకు, ప్రభుత్వానికి, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నేపాల్‌లో గాంధి ఆదర్శ విద్యాలయానికి రాష్ట్రపతి విరాళం

ఖట్మండూ, అక్టోబర్ 15— రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ నేడు గాంధి ఆదర్శ విద్యాలయం విస్తరణకు నేడు 34 వేల నేపాలీ రూపాయల విరాళాన్ని ప్రకటించారు.

ఆ సంస్థను సందర్శించిన రాష్ట్రపతికి అక్కడ ఘనస్వాగతం లభించింది.

గాంధీజీ అనుయాయుడు తులసిమెహర్, విద్యార్థులు, ఆ సంస్థ సిబ్బంది రాష్ట్రపతికి పూలమాలలు వేశారు.

చక్కగా అలంకరించిన వేదికపైనుంచి డాక్టర్ జాకిర్‌హుస్సేన్ ప్రసంగించారు.

నేపాల్ మంత్రులు, దౌత్య సిబ్బంది హాజరైనారు.

3,00,000 మంది పుష్కర స్నానాలు

విజయవాడలో యాత్రికుల రద్దీ పెరుగుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, అక్టోబరు 16—

కృష్ణా పుష్కరం అయిదవ రోజున విజయవాడలో వివిధ స్నాన ఘట్టాలలో మూడు లక్షల మంది యాత్రికులు స్నానాలు చేశారు.

మధ్యాహ్నం రెండుగంటలు దాటిన తరువాత కూడా యాత్రికులు స్నానాలు చేసి కర్మకాండలను నిర్వహించారు.

ఎల్లె ప్రాంతాలనుంచి కార్లు, బస్సు, బస్సులమీద యాత్రికులు ఇక్కడకు వచ్చారు. నేటి నుంచి 21 వ తేదీవరకు యాత్రికుల సంఖ్య ఇతోధికంగా పెరగగలదని ఇక్కడ భావిస్తున్నారు.

నేడు పుష్కరం హాట్‌లో లక్షా డెబై అయిదువేలు, దుర్గా ఘాట్ వద్ద లక్ష. బంగారా స్నానఘట్టంవద్ద 25 వేల మంది స్నానాలు చేశారు.

38 మంది బాల దారికలు రేవులవద్ద తప్పిపోగా రక్షక భటులు వారిని పట్టుకొని తల్లిదండ్రులకు అప్పగించారు.

పట్టణ పారిశుద్ధ్యం

పుష్కర సమయంలో పట్టణంలో పారిశుద్ధ్యంఎల్లా అధికంగా శ్రద్ధ చూపుతున్నందుకు, పౌరులు పుష్కర కమిటీవారిని అభినందిస్తున్నారు. ఇది విధంగా మామూలు రోజులలో కూడా పురపాలక సంఘంవారు శ్రద్ధ వహిస్తే విజయవాడకు "మురికివాడ" అనే పేరు పోగలదని భావిస్తున్నారు.

రాత్రింబవళ్ళు పురవీధులను శుభ్రపరుస్తున్నారు. రోడ్డు వంపులమీద, కాల్వ గిట్టలమీద మగ్గు విరివిగా చల్లిన డాబలు కనిపిస్తున్నాయి. కాల్వ గిట్టలమీద. రోడ్డు మీద మల మూత్ర విసర్జన జరుగకుండా చూస్తున్నారు.

రోడ్డు ప్రక్కన, కాల్వ గిట్టలమీద మల మూత్ర విసర్జనకు అనుగుణ పాకీదొడ్లను నిర్మించి వాటిలోనే కాలకృత్యాలను తీర్చుకొనవలసినదిగా పోలీసులు హెచ్చరిస్తున్నారు

స్నాన ఘట్టాలలో స్త్రీపర్లు ప్రతినిమిషం శుభ్రపరచడంవల్ల ఎక్కడా గలీజుగా కనిపించడం లేదు రేవులలో యాత్రికులు స్నానాలుచేసే సమయంలో కృష్ణానదిలో వదలివేసే ఆకులు, పళ్ళు, తదితర చెత్తా చెదారాన్ని ప్రత్యేకంగా పనుష్యులను పెట్టి తీసివేయిస్తున్నారు.

కలరా ఇంజక్షన్లు

గుంటూరు, హైదరాబాద్, బందరు, ఏలూరు రోడ్లు మీదనుంచి వచ్చే ప్రతి బస్సు, కారు, బండిని చెక్‌పోస్టుల సమీపంలోనే నిర్మించిన శిబిరాలవద్ద ఆపి కలరా ఇంజక్షనులు ఇచ్చి చెరగని సిరాచుక్కలను వ్రేలిమీద వేసి ఎంపుతున్నారు.

విజయవాడ రైల్వే స్టేషన్ తూర్పు వైపున దిగే ప్రయాణీకులందరిని క్యూలో కలరా ఇంజక్షనులు ఇచ్చే శిబిరంవద్దకు చేరుస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ నుంచి పంపిన "జెట్‌గన్"ద్వారాకలరా ఇంజక్షనులుయాత్రికులకు ఇస్తున్నారు. గంటకు ఆరు వందల నుంచి వెయ్యిమంది వరకు ఏకధాటిన ఈ గన్ ద్వారా ఇంజక్షనులు ఇస్తున్నారు.

ఇండియా మొత్తంమీద "జెట్ గన్" ఒక్కటే వున్నది. దీనిని అమెరికా సరఫరా చేసినది. శ్రీ ఎమ్. జమలుద్దీన్ శ్రీ ఎం ఎ. వహీద్ అనే ఇద్దరు ఆపరేటర్లు జెట్ గన్ ఆపరేటరుగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమం శ్రీ రామనరసయ్య అధ్యక్షతన నిర్వహింపబడుతున్నది

ఎన్నెండవ తేదీనుంచి నేటివరకు 15,756 మందికి జెట్‌గన్‌ద్వారా ఇంజక్షనులు ఇవ్వడం జరిగినది.

విజయవాడ జిల్లా పోలీసుస్టేషన్ వద్ద సత్యనారాయణపురం స్టేషన్లవద్ద కూడా మామూలు పద్ధతిన సిరెంజిల ద్వారా కలరా ఇంజక్షనులు ఇస్తున్నారు.

గౌతమీ జీవనకారుణ్య సంఘం

రాజమండ్రి గౌతమీ జీవకారుణ్య సంఘం అధ్వర్యాన స్వామి కారుణ్యానంద సరహా సంప్రతింపులలో పుష్కర కమిటీ వారు ఇక్కడ యాత్రికుల శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

విద్యాధరపురంలో ఒక క్యాంపును నెలకొల్పి అందులో ఆరు షెడ్డులను నిర్మించారు - అనికాక వంటలకు, సరుకులు స్టోరు చేసికొనుటకు విడిగా షెడ్డులు నిర్మించారు, పాకీదొడ్లు, స్నానాల గదులను కూడా ఏర్పాటు చేశారు.

రెండు పూటలా కాఫీ, టిఫిన్లు కూరా, అన్నం, పులుసు, మజ్జిగతో భోజనాలు పెడుతున్నారు. స్నానాలకు నట్టబుల తలకు కొబ్బరినూనె అక్కడ ఎస్టీ చేసిన రోగులకు వైద్య సౌకర్యాలు కలుగచేశారు.

జీవకారుణ్య సంఘ డాక్టరు మల్లికార్జునరావు రోగులపట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ప్రభుత్వం శ్రీ పి. కృష్ణమూర్తి, శ్రీ డి. సత్యనారాయణ అనేవారిలను కుష్ఠు రోగులకై ప్రత్యేకంగా నియమించారు.

నేడు ఈ క్యాంపులో 62 మంది కుష్ఠు రోగులు, 387 మంది యాచకులు వున్నారు. వీరందరినీ ఆయా షెడ్డులలో వుంచారు. ఇంకా కనీసం మూడు షెడ్డులను నిర్మించవలసి వుంటుందని స్వామిజి తెలియచేశారు.

(మిగతా 2 వ పేజీలో)

త్రివేండ్రంలో అదృశ్యమైన సెంట్రల్ పోలీసులు

గ్వాలియర్ సంఘర్షణలో ఇద్దరి మరణం

త్రివేండ్రం, అక్టోబర్ 15— గత ఎనిమిదవ తేదీ నుంచి జాడతెలియకుండా పోయిన సెంట్రల్ రిజర్వు పోలీసు దళానికి చెందిన హెడ్‌కానిస్టేబుల్స్‌ను, మరియుగురు కానిస్టేబుల్స్ నిన్న గ్వాలియర్‌లో తమను గొన్నటు నేటి రాత్రి ఇక్కడకు అందిన అధికార వార్తలు తెలుపుతున్నవి.

ఈ పోలీసులు తమ వెంట రెండు తుపాకులు, రెండు పిస్టల్స్, మందుగుండు సామాగ్రి, రెండు చేతి బాంబులతీసు కొని వెళ్ళారు.

గ్వాలియర్ విమానాశ్రయం సమీపంలో అనుమానాస్పద పరిస్థితులలో సంచరిస్తున్న వీరిని స్థానిక పోలీసులు అరెస్టు చేయయత్నించారు.

అయితే స్థానిక పోలీసులను వారు ప్రతిఘటించి, తుపాకులతో కాల్పులు జరిపినట్టు తెలుస్తున్నది చివరకి స్థానిక పోలీసులు కూడా తిరుగు కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో ఒక స్థానిక కానిస్టేబుల్, తప్పించుకొన్న రిజర్వు పోలీసులలో ఇద్దరు మరణించారు. మరొక సెంట్రల్ రిజర్వు పోలీసు స్టెన్‌గన్‌కో తప్పించుకొన్నారు. నాలుగవ వానిని కస్టడీలోకి తీసుకొన్నారు.

చెక్‌లో సోవియెట్ సేనల భవితవ్యం

మాస్కో, ప్రాగ్ నాయకుల చర్చలలో అంగీకారం

మాస్కో, అక్టోబరు 15 — చెకొస్లొవాకియాలో సోవియెట్ సేనల భవిష్యత్తుపై సోవియెట్, చెకొస్లొవాకియా ప్రభుత్వ నాయకుల మధ్య నేడు అంగీకారం కుదిరినట్టు తూర్పు యూరోపియన్ దౌత్యవర్గాల వారు తెలియజేశారు.

చెకొస్లొవాకియాలో సోవియెట్ సేనలు సరవధికంగావుండే ప్రాతిపదికపై ఒప్పందం కుదిరినదీ, లేదీ స్పష్టంగా తెలియరాలేదు.

వారు ఎట్టి వత్రాలపైన సంతకాలు చేయలేదని ఆ వర్గాలవారు చెప్పారు.

చెకొస్లొవాకియా ప్రధాని స్మెర్నిక్, సోవియెట్ ప్రధాని కోసిగిన్‌తో నేటి సాయంత్రం అధికారయతమైన చర్చలను ముగించారు.

ఈ సంభాషణలపట్ల ఉభయ పక్షాలు సంతృప్తి వ్యక్తంచేసిన ఆ వర్గాలవారు చెప్పారు.

ఇజ్రాయెల్ ఆక్రమిత ప్రాంతంలో అరబ్‌ల స్థితిగతులు

టెల్ అవీవ్ వైఖరిపై ఉథాంట్ వివరణ

న్యూయార్క్, అక్టోబర్ 15— ఇజ్రాయెల్ విధించిన షరతుల వల్ల ఇజ్రాయెల్ ఆక్రమిత అరబ్ భూభాగంలో అరబ్‌ల పరిస్థితిని గురించి దర్యాప్తు చేసుడానికి ప్రతినిధిని ఎంపకం సాధ్యపడలేదని సమితి కార్యదర్శి ఉథాంట్ నేడు చెప్పారు.

అట్టి దర్యాప్తు అరబ్ దేశాలలోని యూదుల విషయంలో కూడా జరగాలని ఇజ్రాయెల్ పట్టుపట్టి చేసినదని, ఇందువల్ల తాను అరబ్ స్థితిగతుల పరిశీలనకు ప్రతినిధిని పంపలేకపోయానని ఉథాంట్ ఒక వివేదికలో పేర్కొన్నారు.

ఇజ్రాయెల్ సూచనకు 1967 జూన్ యుద్ధంలో పాల్గొన్న ఈజిప్టు జోర్డాన్, సిరియాలు తిరస్కరించినవి.

సమ్మెలో పాల్గొన్న ఉద్యోగుల పట్ల సానుభూతి

కేంద్ర హోం మంత్రి శ్రీ చావన్ వివరణ

పూనా, అక్టోబర్, 15 — సెప్టెంబర్ 19 వ తేదీన జరిగిన సమ్మెలో పాల్గొన్న కేంద్ర ప్రభుత్వోద్యోగులపట్ల సానుభూతితో వ్యవహరించగలమని. ఈ విషయంలో తనకు ఎవరూ చెప్పనవసరంలేదని కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు ప్రకటించారు.

ఆయన నేడిక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ సామాన్య మానవుని సమస్యలను తగిన శ్రద్ధతో పరిశీలించడమే ప్రభుత్వ విధానమని అన్నారు.

పరిపాలనా యంత్రాంగం దెబ్బతినగలదని భావించినప్పుడే ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేయవలసి వచ్చినదని ఆయన అన్నారు.

సమ్మెను విరమించడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలను వివరిస్తూ ఉద్యోగుల ప్రధానమైన కోర్కెలయిన మూలవేతనంలో కరవుభత్యాన్ని విలీనంచేసే విషయమైపరిశీలన చర్యలు తీర్చుకు సమర్పించడానికి అవకాశాలు కలవని కార్మిక వాయకులతో చెప్పామని ఆయన అన్నారు.

ఆ పరిశీలనకు అనుగుణంగా వేతనాలన్నది ఆకరణ వాధ్యమైనది కాదని శ్రీ చావన్ అన్నారు.

ఢిల్లీలో తంతి, తపాలా ఉద్యోగులపై చర్య

న్యూఢిల్లీ, అక్టోబరు 15— ఉద్యోగులలో క్రమశిక్షణారాహిత్యాన్ని అరికట్టడానికి తంతి, తపాలాశాఖ అధికారులు కఠిన చర్యలు గైకొంటున్నారు.

ఢిల్లీలోని రైల్వేమెయిల్ సర్వీసుకు చెందిన అయిదుగురు ఉద్యోగులను పదవుల నుంచి తొలగించారు.

పని నిలుపుదల చేయవలసిందిగా కొంత మంది కార్మికులపై వత్తిడి తీసుకొనవలసిందిగా ప్రోత్సహించినందువల్ల ఈ చర్య గైకొన్నారు. అవేకారణాంపై పరిశీలయిదుగురు ఉద్యోగులను సస్పెండ్ చేశారు.

ఢిల్లీ, పరిసరాలలోని కేంద్రాలలో తపాలా కార్యాలయాల ఉద్యోగులు టెలిఫోన్ ఎక్స్ చేంజి ముందు నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు.

నిరాహారదీక్ష సాగిస్తున్న కేంద్ర ఉద్యోగులనాయకులు

చాలా నీరసంగా వున్నట్టు డాక్టర్ల ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 15—కేంద్రం వైఖరికి నిరసనగా నలుగురు కేంద్ర ప్రభుత్వోద్యోగుల నాయకులు ప్రారంభించిన నిరాహార దీక్ష నేడు అయిదవ రోజుకు ప్రవేశించింది. ఉద్యోగుల నాయకులు ఎనిమిదినుంచి ఎదిహేడు పౌన్లవరకు బరువును కోల్పోయారు, వారు చాలా నీరసంగా వున్నట్టు నేటి ఉదయం వారిని పరీక్షించిన డాక్టర్లు తెలిపారు.

శ్రీ జె పి. టాటే 17 పౌన్లు శ్రీ మధు సూదన్ అయిదు పౌను, శ్రీ కె. జి. శ్రీ వాస్తవ ఎనిమిది పౌన్లు బరువును కోల్పోయారు, శ్రీ డి. పి. గుప్తా 13 పౌన్లు బరువు కోల్పోయారు.

కమ్యూనిస్టు పార్టీలో పదవుల నుంచి లియూ తొలగింపు

హాంకాంగ్, అక్టోబరు 15 — చైనీస్ కమ్యూనిస్టుపార్టీలోని పదవులనుంచి చైనా మాజీ ప్రసిడెంట్ లియుషావ్‌చీని చైర్మన్ మావో తొలగించినట్టు నిన్న ప్రకటించారు

మదుర జవుళిమిల్లుకు చెందిన అయిదు వేలమందిపైగా కార్మికులు అక్టోబరు 11 వ తేదీన ఆఫీసర్లను, మొదటిషిఫ్ట్ కార్మికులను ఎనిమిదిగంటలపాటు ఘెరావ్ చేశారు

కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవన కృషి

ఆరుగురు పార్లమెంటరీ బోర్డు సభ్యులకు వివిధ మండలాల కేటాయింపు

ఆంధ్ర, మద్రాసు, మైసూరు, కేరళ, పుదుచ్చేరిలను శ్రీ ఎస్. కె. పాటిల్‌కు అప్పగింత

న్యూఢిల్లీ, అక్టోబరు 15—

పార్టీ బలాన్ని పరిశీలించి, పార్టీని పటిష్టం చేయడానికి తగు సూచనలుచేసే నిమిత్తం కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుకు చెందిన ఎనిమిది మంది సభ్యులలో ఆరుగురికి వివిధ మండలాలను కేటాయించారు.

అయితే పార్టీ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిలకు మండలాలను కేటాయించలేదు. వారు ఏ ప్రాంతంలోనైనా పర్యటించి, ఆయా ప్రాంతాలలో సంస్థ అభివృద్ధికి తగు చర్యలను సూచించవచ్చు.

వివిధ మండలాలను ఈ క్రింది విధంగా కేటాయించారు.

శ్రీ మురార్జీ దేశాయ్—పంజాబ్, హరియానా, కాశ్మీర్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్.

శ్రీ వై. బి. చావన్ — బీహార్, ఉత్తర ప్రదేశ్.

శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్—మహారాష్ట్ర, గుజరాత్.

శ్రీ జగ్‌జీవన్‌రామ్—రాజస్థాన్, మధ్య ప్రదేశ్.

శ్రీ ఎస్. కె పాటిల్—ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ, పుదుచ్చేరి.

శ్రీ కె. కామరాజ్ - ఒరిస్సా, ఎత్తిమ బెంగాల్, అస్సాం, మణిపూర్, త్రిపుర, నాగభూమి.

పార్లమెంటరీ పార్టీ బోర్డు సమావేశంలో గైకొన్న నిర్ణయం మేరకు మండలాలను కేటాయించడం జరిగింది.

ఎతి రాష్ట్రంలోను పరిస్థితిని ఎరిశీలించిన పిదప కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవనానికి తగు చర్యలను ఈ సభ్యులు సూచిస్తారు. రాష్ట్ర పార్టీ వ్యవహారాలను ఈ సభ్యులు పరిశీలిస్తారు. ఏమైనా వివాదాలుంటే వాటిని పరిష్కరిస్తారు. వారు పరిష్కరించలేక పోయిన పక్షంలో బోర్డుకు అప్పగిస్తారు.

ఉత్తరప్రదేశ్, పంజాబ్, బీహార్, పశ్చిమబెంగాల్‌లో జరిగే మధ్యంతరం ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులకు పార్టీ టిక్కెట్లను కేటాయించే సమయంలో ఎ.ఐ.సి.సి. నియమించే పరిశీలకులు ఈ రాష్ట్రాల అధ్యక్షులు బోర్డు సభ్యుల పర్యవేక్షణలో వ్యవహరించవలసివుంటుంది. పరిశీలకులు తమ పరిశీలన ఫలితాలను బోర్డుకు కాకుండా ఈ సభ్యులకు అందజేస్తారు తుదకు ఈ సిఫారసులను సెంట్రల్ ఎలెక్షన్ కమిటీ చర్చిస్తుంది

లోగడ మౌలానా అబ్దుల్‌కలామ్ ఆజాద్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, మరి ఇతర నాయకులు వివిధ మండలాల అధిపతులుగా, పున్నప్పుడు ఇదే విధమైన ఏర్పాట్లను చేయడం జరిగింది.

హరియానా కాంగ్రెసు నాయకులతో శ్రీ మురార్జీదేశాయ్ ఇప్పటికే చర్చలు జరపడం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి శ్రీ భగవత్‌దయాళ్ శర్మకు, ముఖ్యమంత్రి శ్రీ దస్సీనాల్‌కు మధ్య ఏర్పడిన విభేదాలను పరిష్కరించడానికి హరియానా కాంగ్రెసు నాయకులలో దిరిగి శ్రీ మురారీ దేశాయ్ చర్చలు జరుపుతారు.

నిరాహారదీక్ష సాగిస్తున్న కేంద్ర ఉద్యోగులనాయకులు

చాలా నీరసంగా వున్నట్టు డాక్టర్ల ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 15—కేంద్రం వైఖరికి నిరసనగా నలుగురు కేంద్ర ప్రభుత్వోద్యోగుల నాయకులు ప్రారంభించిన నిరాహార దీక్ష నేడు అయిదవ రోజుకు ప్రవేశించింది. ఉద్యోగుల నాయకులు ఎనిమిదినుంచి ఎదిహేడు పౌన్లవరకు బరువును కోల్పోయారు, వారు చాలా నీరసంగా వున్నట్టు నేటి ఉదయం వారిని పరీక్షించిన డాక్టర్లు తెలిపారు.

శ్రీ జె పి. టాటే 17 పౌన్లు శ్రీ మధు సూదన్ అయిదు పౌను, శ్రీ కె. జి. శ్రీ వాస్తవ ఎనిమిది పౌన్లు బరువును కోల్పోయారు, శ్రీ డి. పి. గుప్తా 13 పౌన్లు బరువు కోల్పోయారు.

కమ్యూనిస్టు పార్టీలో పదవుల నుంచి లియూ తొలగింపు

హాంకాంగ్, అక్టోబరు 15 — చైనీస్ కమ్యూనిస్టుపార్టీలోని పదవులనుంచి చైనా మాజీ ప్రసిడెంట్ లియుషావ్‌చీని చైర్మన్ మావో తొలగించినట్టు నిన్న ప్రకటించారు

ప్రధానిగావేయి రోజులు పూర్తిచేసుకొనుచున్న ఇందిర

న్యూఢిల్లీ, అక్టోబర్ 15— శ్రీమతి ఇందిరా గాంధి భారత ప్రధాని పదవిని స్వీకరించి వచ్చే శనివారంనాటికి వేయి రోజులు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకురాలిగా శ్రీమతి గాంధి 1966 జనవరి 19వ తేదీన ఎన్నికయ్యారు. ప్రధాని పదవిని జనవరి 24వ తేదీన స్వీకరించారు.

గత జనరల్ ఎన్నికల తరువాత శ్రీమతి ఇందిరా గాంధి 1967 మార్చి 12వ తేదీన పార్టి నాయకురాలిగా తిరిగి ఎన్నికయారు. శ్రీమతి గాంధి కొత్త మంత్రివర్గం మరుసటి రోజున ప్రమాణస్వీకారం చేశారు.

డిటోనేటర్స్ కంపెనీ ప్రగతి

ఛైర్మన్ శ్రీ సి. సి. దేశాయ్ వివరణ

హైదరాబాద్, అక్టోబర్ 15— ఇక్కడ వున్న ఇండియన్ డిటోనేటర్స్ సంస్థ ఉత్పత్తిని డిటోనేటింగ్ ఫ్యూజ్ డిటోనేటర్లను ఈ ఏడాది అమెరికా, ఫిలిప్పీన్స్, థాయిలాండ్ హాంగ్‌కాంగ్ మున్నగు దేశాలను ఏడున్నర లక్షల రూపాయల విలువ మేరకు ఎగుమతిచేయడం జరిగినట్టు కంపెనీ చైర్మన్ శ్రీ సి. సి దేశాయ్ నేడిక్కడ తెలియజేశారు.

కంపెనీ వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ, డిటోనేటింగ్ ఫ్యూజ్‌లకోసం తరిగి అమెరికా మున్నగు దేశాల నుంచి ఆర్డర్లు వచ్చినట్టు ఆయన తెలియజేశారు.

మధ్యప్రాచ్యంలోను, ఆఫ్రికన్ దేశాలలోను కూడా మార్కెట్లు సంపాదించడానికి తీవ్రప్రయత్నాలు జరుగుతున్నట్టు ఆయన తెలిపారు.

ప్రపంచ విజ్ఞాన సమితి పరిపాలక సంఘం

అధ్యక్షులుగా శ్రీ ప్రేమ్ కిపాల్ ఎన్నిక

వారణాసి, అక్టోబరు 16— ప్రపంచ విజ్ఞాన సంస్థ పరిపాలన సంఘం అధ్యక్షులుగా ఇండియాకు చెందిన శ్రీ ప్రేమ్ కిపాల్ ఎన్నికయ్యారు.

ప్రపంచ విజ్ఞాన సమితి సర్వసభ్య సమావేశానికి సంబంధించిన సాధ్య సంఘంలో ఇండియాకు ఈ ఎన్నిక ద్వారా స్థానం లభించింది. అదే విధంగా జనరల్ కమిటీలో కూడా ఇండియాకు స్థానం లభించింది. అమెరికా తరువాత హోదా పర్యాయాలు ఈ అవకాశం ఇండియాకు మాత్రమే లభించింది.

సింహళం ప్రధాని ఇండియా పర్యటన

కొలంబో, అక్టోబర్ 16— సింహళం ప్రధాని శ్రీ డడ్లి సేనానాయకే నవంబరు 27 వ తేదీ నుంచి వారం రోజులపాటు ఇండియా పర్యటిస్తారు

27 వ తేదీన దిల్లీకి వచ్చి అదే రోజున ఢిల

కరీంనగరం జిల్లా అభివృద్ధి కృషి

రెవిన్యూ అధికారుల పరిశీలన

కరీంనగరం, అక్టోబరు 16— ఇటీవల పెద్దపల్లిలో జిల్లా రెవిన్యూ అధికారుల సమావేశం జరిగింది. కలెక్టర్ అధ్యక్షత వహించారు.

జిల్లాలో ఋతు పరిస్థితుల గురించి, సహాయక చర్యలకుగాను కేటాయించబడిన 80 లక్షల సొమ్ము వినియోగంపై సమీక్ష జరిగింది.

ఇటీవల కురిసిన వర్షాలు పశువులమేత, తుంచివేటి సమస్య తాత్కాలికంగా తీర్చి తాత్కాలికంగా సహాయపడినాయని ఆ సమావేశంలో అందరు అభిప్రాయపడ్డారు.

జిల్లాలో అవసరంవున్న గ్రామాలలో గ్రామీణ పంచాయతీలకు ప్రాధాన్యత ఇస్తూ చౌక ధరల దుకాణాలను ప్రారంభించవలసిందిగా కలెక్టరు ఉత్తర్వులు జారీ చేశారు.

వృద్ధాప్యపు పెన్షన్ కేసులను త్వరగా పరిష్కరించవలసిందిగా అధికారులకు ఉత్తర్వులు ఇస్తూ అందుకు గడువు పెట్టారు.

భూములు కావాలంటూ 18 వేల 7 వందల మంది దరఖాస్తు చేయగా, 15 వేల మందికి భూములు పంపిణీ చేయడం జరిగింది.

కరీంనగరంలో కుటుంబ నియంత్రణం కృషి సమీక్ష

కరీంనగరం, అక్టోబరు 16— కుటుంబ నియంత్రణ సమీక్ష సమావేశం ఇటీవల కలెక్టర్ శ్రీ ఎస్. మాలకొండయ్య అధ్యక్షతన సమావేశమై 1968 అక్టోబరులో సాధించిన అభివృద్ధిపై సమీక్ష జరిపారు.

ఐ. యు. సి. డి. లు గాని వేసెక్టమీలుగాని మొత్తం 1700 నిర్వహించబడినవాలు.

ఉద్యమాన్ని యథావిధిగా నిర్వహించి మమ్ముందు సత్ఫలితాలను సాధించడానికి కృషి చేయాలని వైద్య సిబ్బందికి కలెక్టర్ సలహా ఇచ్చారు.

గ్రామాలలో ఈ ఉద్యమాన్ని విస్తృతంగా ప్రచారం చేసి అందుకుగాను కేటాయించబడిన నిధులను సక్రమంగా ఉపయోగించాలని ఆయన అన్నారు.

పారిశ్రామిక ప్రదర్శనం

నెహ్రూ జయంతికి ఏర్పాటు

కరీంనగరం, అక్టోబరు 16— కరీంనగరంజిల్లా పారిశ్రామిక ప్రదర్శన సంఘం ఇటీవల జిల్లాకలెక్టర్ అధ్యక్షతలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధికారులు పలువురు పాల్గొన్నారు.

ఈ సంవత్సరం నెహ్రూ జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లాలో మొదటిసారిగా పారిశ్రామిక ప్రదర్శన చేయడానికి నిశ్చయం జరిగింది. అందుకుగాను ఒక సంస్థను ఏర్పరిచింది.

ప్రదర్శన సంఘానికి అధ్యక్షులు జిల్లా కలెక్టర్, పరిషత్ అధ్యక్షులు ఉపాధ్యక్షులుగాను, మున్సిపల్ సెక్రటరి కన్వీనర్‌గాను వుంటారు.

ప్రదర్శన విజయవంతం కావడానికి ఉప సంఘాలు ఏర్పడినాయి.

నెహ్రూ జయంతిన నవంబరు 14 నుంచి 20 వరకు జరిపే విషయమై పరిషత్ అధ్యక్షునితో చర్చించి కలెక్టర్ ఒక కార్యక్రమాన్ని రూపొందించారు.

కాకినాడ పట్టణ కాంగ్రెసు కమిటీ

నూతన సభ్యుల ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, అక్టోబర్ 16— కాకినాడ పట్టణ కాంగ్రెసు కమిటీ సభ్యులుగా తూ క్రిందివారు ఎన్నికయారు, శ్రీ తల్లా ప్రగడ రామచంద్రరావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయారు. కార్యవర్గం ఏర్పాటుచేయడానికి ఆయనకు అధికారమివ్వబడింది.

శ్రీయుతులు కలిశెట్టి అప్పారావు, పాలెపు అప్పారావు. భమిడిపాటి సుబ్బారావు, కోట వెంకట సుబ్బయ్య, పచ్చిపాల నరసింహం, పచ్చిపాల రామస్వామి, కర్రి అప్పారావు, యిండమూడి రామచంద్రరావు, మాలిశెట్టి కొండలరావు, ఎస్. వెంకటేశ్వర్లు, కొండా కృష్ణంరాజు, కమలా సుబ్రహ్మణ్యం, పంగిడి ధర్మారావు, పంగిడి వీర్రాజు, పంగిడి మూలేస్వామి, కొండవలి కన్నయ్య, కొండా వెంకటరాజు, బీరా రాములురెడ్డి, ముమ్మిడి వీరభద్రరావు, తవ్వా శ్రీరామమూర్తి, దొడ్డ నూర్యనారాయణ, యామని వెంకటస్వామి, రాయి వెంకటరావు ఏహెచ్. వి. సత్యనారాయణ, చింతా సుబ్బారావు, తల్లాప్రగడ నాగేశ్వరరావు, తల్లాప్రగడ జగన్నాథరావు, తల్లాప్రగడ లక్ష్మీదేవి, తల్లాప్రగడ రామచంద్రరావు, గంటి కృష్ణ, బద్దు నారాయణరావు, మందల నాగేశ్వరరావు, గిన్నంరాజు వీర్రాజు, పెమ్మగొండి వీరభద్రరావు, దేవర కన్నయ్యరావు, వి. కామేశ్వరరావు, నాళం రామమోహనరావు, నామాని సత్యనారాయణమూర్తి, మండా శివలింగ సిద్ధాంతి, పట్టా వెంకట రమణమూర్తి, దేవరశెట్టి సూర్యనారాయణ, బోడపాటి హనుమంతరావు, బందన వీర్రాజు, కర్రి సత్యం, దొంకా వెంకటరాజు, దొంకా పతిరాజు, గుండు సత్యనారాయణ, అంగడి రామస్వామి, గడికి పతిరాజు, తోలేటి దుర్గాప్రసాదిరావు, రేవు సూర్యారావు, చింతా పార్వతీదేవి, బొంతంశెట్టి వీరరాఘవరావు, ఉయ్యూరి లోవరాజు, దాసరి నారాయణరావు, పలాటి పార్థసారథి, పిల్లా చినరామానుజయ్య, కాళ్ళకూరి సత్యనారాయణరావు.

పిడుగుపాటుకు విద్యార్థి మృతి

నాయుడుపాలెంవద్ద దుస్సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, అక్టోబరు 16— ఇక్కడకు సుమారు 30 మైళ్ళ దూరాన ఉన్న చానమడుగుకు చెందిన చేతిపల్లి గోపాలరావు అనే 16 సంవత్సరాలు గల తొమ్మిదవ తరగతి విద్యార్థి 12 వ తేదీ ఉదయం ఎద్ది గంటలకు వరి చూగాణిలో నీరు కట్టడానికి వెళ్ళి పిడుగు పడడంతో అక్కడికక్కడే మరణించాడు.

ఇతను రెండు ఫర్లాంగుల దూరంలోనే వున్న నాయుడుపాలెంలో పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు విచారాన్ని వ్యక్తం చేస్తూ పాఠశాలను మొన్న మూసివేశారు.

బందరులో కొన్ని ప్రాంతాలకు మురుగు ముంపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, అక్టోబరు 16— స్థానిక కుమ్మరిగూడెం ప్రకాశీభవనాల మైదానాలు నీటితో నిండిపోయాయి. మురుగునీటి కాలువలు పొంగి కుమ్మరగూడెం, ఉప్పరగూడెం, బలరాముని పేట, పంబరగూడెం హరిజనవాడలు పూర్తిగా మునిగిపోయాయి. పూరిగుడిసెలవారు తమ నివాస స్థలాలను వదిలివేశారు.

పొలాలు మునిగిపోతామని కొంతమంది రైతులు అడ్డుకట్టలు నిర్మించడం వల్ల ఆ మురుగునీరు ఎర్రుతంగా ఊరులోనికి ప్రవహించినది. లేదు కాలనీలు మునిగిపోయినట్లు కాలవాటిక ప్రక్కన అంతా నడుము లోతున నీరు నిలిచిపోయింది.

ఈదేవల్లి, బలరాముని పేట, రాజుపేట స్మశానవాటికలు పూర్తిగా మురుగునీటిలో మునిగిపోయాయి.

దోమకాటు విపరీతమై రోదకాలు వ్యాధులు వ్యాపించాయి. మంచినీటి బావులన్నీ ఉప్పునీరు బావులయ్యాయి. గుర్రపుడెక్క అకుతో మురుగునీరు యిళ్ళల్లో ప్రవేశించిన కారణంగా విడు పేదలు గృహాలను వదలి సురక్షిత ప్రాంతాలకు చేరుకున్నారు.

విజయవాడలో దొంగతనాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 16— మొన్న రాత్రి గవర్నరుపేటలో రెండు కొట్లను బద్దలుకొట్టి నాలుగువేల ఇరవై ఐదు రూపాయలను దొంగిలించారు.

గవర్నర్ పేట కాంగ్రెస్ ఆఫీసురోడ్డులో వున్న దుర్గా సైర్ కంపెనీ కొట్టు ఇనుప షట్టర్లను పెళ్ళగించి లోపలికి చొరబడి గ్రాడెజ్ కంపెనీ క్యాష్ బాక్సును బద్దలు కొట్టి నాలుగువేల రూపాయలు ఎత్తుకుపోయారు.

అదే విధంగా స్టాండర్డు మోటార్ పార్టర్సులోకి చొరబడి క్యాష్ బాక్సును బద్దలుకొట్టి పాతిక రూపాయలు తస్కరించారు.

ఇనుప షట్టర్లను బద్దలుకొట్టి లోపలికి చొరబడడం ఇవి ప్రథమమని అంటున్నారు.

మూడవ పట్టణ నేర పరిశోధకశాఖ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. వి. రంగారావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. సత్యనారాయణ ఆదేశానుసారం దర్యాప్తు ప్రారంభించారు.

మారెళ్ళమూడిలో మంత్రిచే హరిజనులకు పట్టాల ప్రదానం

తాడేపల్లిగూడెం, అక్టోబరు 16— నల్లజర్ల పంచాయతీ సమితి, మారెళ్ళమూడిలో హరిజన దినోత్సవం సందర్భంగా ఇటీవల జరిగిన బహిరంగ సభకు శాసన సభ్యులు శ్రీ అల్లూరి కృష్ణారావు అధ్యక్షత వహించారు.

మారెళ్ళమూడికి చెందిన 57 మంది హరిజనులకు ఒక్కొక్కరికి అయిదు సెంట్ల భూమిని విశేష స్థలాలుగా మంత్రి శ్రీ అరిగె రామస్వామి పట్టాలను అందజేశారు.

సమితి అధ్యక్షులు శ్రీ కంకరమని శ్రీనివాసరావు, బి. డి. ఓ శ్రీ ఎస్. వి. ఎస్. సూర్యనారాయణరాజు, జిల్లా ఆదనపు సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ కె. సాల్మన్ సభలో మాట్లాడారు.

పంచాయతీ సర్పంచ్ శ్రీ పి. సుబ్బరాజు, శ్రీ నాగభూషణం, గ్రామకరణం శ్రీ ఎ.వి. సుబ్బారావు ప్రభృతులు అతిథ్యాన్ని ఇచ్చారు.

హైదరాబాద్‌లో అఖిలభారత చేతిపనుల వారోత్సవానికి ప్రారంభోత్సవం చేస్తున్న రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి

పల్లెలు:పట్టణాలు

విజయవాడ: మొన్న శ్రీ రాయవరపు సుబ్బారావు అధ్యక్షతన స్థానిక శ్రీ దుర్గా మల్లేశ్వర ఎడ్యుకేషనల్ ఇన్‌ప్రూవింగ్ సొసైటీవారు శివాలయం వీధిలోని శ్రీ దుర్గా మల్లేశ్వర యందూరి రామలింగేశ్వరరావు హైస్కూలులో సమావేశమై బరన్ టోరు వ్యాపారి, దాత సొసైటీ ఉపాధ్యక్షులు శ్రీ కనికిట్ల సత్యనారాయణ హరిజనులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ తీర్మానించారు.

చిలకలూరిపేట: స్థానిక శ్రీ తోట నారాయణస్వ మునిసిపల్ పార్కులో ఇటీవల డాక్టరు చిట్టి వెంకట నరసింహారావు పార్టీ ప్రారంభోత్సవం చేశారు.

బందరు: తాలూకా గీత పారిశ్రామిక సంఘం సమావేశం మొన్న పెడన ప్రభుత్వ టాకీసులో శ్రీ బత్తిన మార్కండేయులు అధ్యక్షతన జరిగింది. గీత పారిశ్రామికుల జనాభా సంఖ్యను రూపొందించడానికి కృష్ణా జిల్లాకు వచ్చిన శ్రీ పి. వి. కుమారయ్య గౌడ్ జిల్లాలోని ఎనిమిది తాలూకాలలో పర్యటించి బందరు తాలూకా సమావేశంలో పాల్గొని గీత పారిశ్రామికుల సాంఘిక, ఆర్థిక జీవనాభివృద్ధి సమస్యలను వివరించారు. గీత పారిశ్రామికుల సమస్యలను శ్రీ పడమట కోటేశ్వరరావు కూడా వివరించారు. తాలూకా సంఘానికి శ్రీ కాగిత ప్రసాదరావును కన్వీనరుగా నియమించారు. శ్రీ బత్తిన రాఘవయ్య వందనాలర్పించారు.

చిల్లకల్లు: సమితి పంచాయతీ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘాన్ని ఇటీవల జగ్గయ్యపేట పంచాయతీ ఆఫీసులో శ్రీ జి. వి. నారాయణరావు సమక్షంలో స్థాపించారు. అధ్యక్షులుగా శ్రీ మానేపల్లి నరసింహారావు, ఉపాధ్యక్షులుగా శ్రీ ఏలూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా శ్రీ తన్నీరు సీతారామాంజనేయులును నియమించారు.

ఆకిడీడు: ఇటీవల ఇక్కడ శ్రీ వెంకటేశ్వర ట్రేడింగ్ కంపెనీవారు ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ డీలర్సుకు, విశాఖపట్నం డిస్ట్రిబ్యూటర్ మానేజరు, శ్రీ సి. హెచ్. ఎం. రావు ప్రారంభోత్సవం చేశారు, స్థానిక మిల్లర్సు అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ కనికొండ ధర్మారావు, శ్రీ వెంకటేశ్వర ఆటో సర్వీసుకు ప్రారంభోత్సవం చేశారు, సంస్థ మానేజింగ్ పార్టనరు శ్రీ కనుమూరి రామకృష్ణంరాజు వందన సమర్పణం చేశారు.

తాడేపల్లిగూడెం: పూర్ల రూరల్ బ్యాంకి అధ్యక్షులు శ్రీ వి. ఆర్. సారథి ఇటీవల ఇక్కడి రైతు సభలో రైతాంగం పడే ఇబ్బందులనువివరించారు. శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు, సర్వశ్రీ ఎస్. సూర్యనారాయణరాజు, పి. శేషయ్య ప్రభృతులు ప్రసంగించారు. తాడేపల్లిగూడెం తాలూకా కృషికి సమాజ్ కార్యకర్తలుగా సర్వశ్రీ కె. వి. నరసింహారావు అధ్యక్షులు ఎస్. సూర్యనారాయణరాజు ఉపాధ్యక్షులు కె. రాయరాజు, ఎస్. విశ్వనాథరాజు కార్యదర్శులు పి. బాపిరాజు, మరి పదిమంది ఎన్నికయారు.

జగ్గయ్యపేట: మొన్న ఇక్కడి ఆర్. టి. సి. డిపో ఆవరణంలో చిల్లకల్లు సమితి తాత్కాలికాధ్యక్షులు శ్రీ సామినేని విశ్వనాథం మామిడి మొక్కలను నాటారు. ఆర్.టి.సి. అధికారులు అయనకు స్వాగతమిచ్చారు.

భీమవరం: పశ్చిమ గోదావరి జిల్లా సప్లయి ఆఫీసరు శ్రీ వి. రామస్వామి నాయుడు ఇటీలీఅయిన సందర్భంగా స్థానిక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్‌వారు శ్రీ కురిశేటి శ్రీరామమూర్తి అధ్యక్షతన ఇటీవల విందు సభను ఏర్పాటు చేశారు, శ్రీ తట్టవర్తి నరసింహారావు, శ్రీ కలిగొట్ల నరసింహమూర్తి, శ్రీ నాయుడు గుణగణాలను ప్రశంసించారు. శ్రీ మానేపల్లి శేషావతారం వందన సమర్పణం చేశారు.

ఏలూరు: పట్టణ శిల్ప పారిశ్రామిక సంఘం సర్వసభ్య సమావేశం శ్రీ పెద్దోజు వీరబ్రహ్మాచార్యులు అధ్యక్షతన మొన్న జరిగినది. ఈ కిందివారిని కార్యవర్గానికి ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ పట్నాల సూర్యనారాయణమూర్తి, కోశాధికారి: శ్రీ మొక్కపాటి వెంకటరత్నం, కార్యదర్శి: శ్రీ మేడూరి సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి: శ్రీ దేవు సత్యారావు, శ్రీ కీర్ల బ్రహ్మయ్య అధ్యక్షతనజిహిరంగ సభ జరిగినది. శ్రీ ఎస్. కె. వి. కృష్ణావతారం సభను ప్రారంభించారు, శ్రీ పటగర్ల రామమోహనరావు, శ్రీ పోతాబత్తులశివబ్రహ్మం, శ్రీ మొక్కపాటి వెంకటరత్నం ప్రభృతులు ప్రసంగించారు.

పామర్రు లలిత కళాసమితి వార్షికోత్సవాలు

పామర్రు, అక్టోబరు 16— ఇటీవల ఇక్కడ శ్రీ సుభద్ర కల్యాణ మందిరంలో పామర్రు లలితకళా సమితి వార్షికోత్సవం జరిగినది. స్థానిక హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ వేమూరి రామకృష్ణయ్య సభకు అధ్యక్షత వహించారు. శ్రీ పెద్ది భట్ల వెంకటసుబ్బయ్య ప్రార్థన చేశారు. శ్రీ తమ్మా కోటిరెడ్డి లలితకళా సమితి చరిత్రను ఉగ్గడించారు.

శైవ మహాపీఠాధ్యక్షులు శ్రీ ఇవటూరి సానందారాధ్యులు శివ మహిమ గురించి ఉపన్యసించారు. శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు సందేశాలను, కార్యదర్శి వివేదికను, శ్రీ కోదూరి శ్రీరాములు ప్రశంసాపద్యాలనువచదివారు. శ్రీయుతులు చిట్టి పురుషోత్తమ సోమయాజులు, చావలి వెంకటేశ్వర్లు, గుళ్ళపల్లి రామబ్రహ్మం, కాశేపల్లి సత్యనారాయణ సభలో ప్రసంగించారు.

నూతన సంవత్సరానికి తగిన కార్యవిర్యాహకవర్గాన్ని ఎన్నుకోవడానికి ఉప సంఘాన్ని ఏర్పాటుచేశారు. ఉపసంఘం సభ్యులు: శ్రీయుతులు కోగంటి దుర్గామల్లికార్జునరావు, తమ్మా కోటిరెడ్డి, చావలి వెంకటేశ్వర్లు. బొమ్మారెడ్డి జాతిరెడ్డి, విమ్మగిడ్డ జనార్దనరావు, బొమ్మా రెడ్డి వెంకటరెడ్డి, వేమూరి రామకృష్ణయ్య, కాశేపల్లి సత్యనారాయణ.

పాలకొల్లు క్రొంగెసు కమిటీ ఎన్నికలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, అక్టోబరు 16— పట్టణ కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ కలగ వెంకట సూర్యసత్య శంభూ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయారు.

మూడో శాసనసభ్యులు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి, డాక్టరు అవంట పెదగోపాలం సమక్షంలో ఎ. ఆర్. ఓ. శ్రీ నందూరి రామారావు ఎన్నికలను నిర్వహించారు.

కార్యదర్శులుగా శ్రీ బోడగిరి వెంకట్రావు, శ్రీ కూరళ్ళ సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీ కరిమెరక రామనరసింహం, కార్యవర్గం సభ్యులుగా శ్రీయుతులు రేపాక నరసింహం, యర్రాప్రగడ రామారావు, పోకల నరసింహారావు, రేపాక శ్రీరామారావు, మామిడి సోమేశ్వరరావు, కర్రా సిద్ధాంతి, చుండూరి వెంకటనారాయణరావు, చోళ్ళ సర్వేశ్వరరావు, ఇంజరపు వీరబ్రహ్మం, బొండాడ వెంకట్రాజుగుప్త, నందూరి శ్రీరామారావు ఏకగ్రీవంగా ఎన్నికయారు.

పెరవలి సమితి కమిటీ

పాలకొల్లు, అక్టోబరు 16— ఇటీవల పెరవలి సమితి కాంగ్రెసు సర్వసభ్య సమావేశం తణుకులో ఆసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ బోడగిరి వెంకట్రావు అధ్యక్షతన జరిగినది, ఈ కింది వారిని కార్యవర్గం సభ్యులుగా ఎన్నుకొన్నారు:

శ్రీ కుదవ వీరభద్రరావు అధ్యక్షులు, శ్రీ పెనుమర్తి సూర్యనారాయణరాజు ఉపాధ్యక్షులు, శ్రీ బుద్ధన సత్యనారాయణ కార్యదర్శి.

కార్యవర్గం సభ్యులు: సర్వశ్రీ భూపతిరాజు రామచంద్రరాజు, బూరుగపల్లి సత్యనారాయణ, ఈడుపుగంటి సుబ్బారావు, వంగా బలానారావు, నందిగం సీతారామయ్య ఇందుకూరి బలరామరాజు.

తెనాలిలో కుటుంబ నియంత్రణ కేంద్రం

1,087 మందికి చికిత్సలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, అక్టోబరు 16— గత నెల రెండవ తేదీ నుంచి ఇక్కడి శ్రీ పంటా హనుమయ్య పత్రం అవరంలో నిర్వహిస్తున్న కుటుంబ నియంత్రణ శిబిరంలో మొన్నటివరకు మొత్తం 1,087 మంది స్త్రీలకు ట్యూబెక్టమీ శస్త్రచికిత్సలు చేశారు. వీరిలో 956 మంది శిబిరంలో ఉండవలసిన వారంరోజుల గడువు పూర్తిఅయిన తర్వాత వెళ్ళిపోయారు.

జిల్లా కుటుంబ నియంత్రణ బాధ్యతగల డాక్టరు జి. నాగేశ్వరరావు పర్యవేక్షణ కింద డాక్టర్లు రాజీహిరణవని (గుంటూరు) సౌందర్యపల్లి (తెనాలి), జయప్రద (నరసరావుపేట) ఆపరేషన్లను నిర్వహిస్తున్నారు.

పండిత వి. టి. వి. రామానుజ స్వామి మృతికి సంతాపం

తెనాలి, అక్టోబరు 16— గుంటూరు జిల్లా, తెనాలి తాలూకా ఆయుర్వేద మహామండలుల సంయుక్త సమావేశం ఇటీవల ఇక్కడి డాక్టరు మాగంటి వీరరాఘవయ్య నాయుడు అధ్యక్షతన జరిగినది.

సమావేశంలో, సుప్రసిద్ధ శుద్ధ ఆయుర్వేద వైద్యులు, శ్రీశైలం దేవస్థానం జీర్ణోద్ధరణ సంఘం ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి అధ్యక్షులు పండిత వేదాల శిరుమల వేంకట రామానుజస్వామి అకస్మిక మరణానికి తమ తీవ్ర సంతాపాన్ని, అయన కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

శ్రీయుతులు తమిరిశ రామాచార్యులు, గోగినేని వెంకట సుబ్బయ్య, శ్రీభాష్యం వెంకటాచార్యులు, ఎస్. నాగేశ్వరరావు ప్రభృతులు శ్రీరామానుజస్వామి ప్రతిభను ప్రస్తుతించారు.

నటుని మృతికి సంతాపం

తెనాలి, అక్టోబరు 16— పట్టణంలోని కళాకారులు ఇటీవల ప్రముఖ రంగస్థల నటుడు శ్రీ బి. వి. బ్రహ్మయ్య అధ్యక్షతన సమావేశమై ప్రముఖ దౌత్యాహక నటుడు, దర్శకుడు, నాటకప్రయుక్త శ్రీ కన్నెగంటి రాజ అకాల మరణానికి తమ తీవ్ర సంతాపం తెలుపుతూ తీర్మానించారు.

నాటక ప్రదర్శనం

తెనాలి, అక్టోబరు 16— ఇటీవల ఇక్కడ గంగానమ్మపేటలో అగ్నిప్రమాదంవల్ల నష్టపడిన కుటుంబాల సహాయార్థం ప్రముఖ నటుడు శ్రీ వేమూరి రామయ్య దర్శకత్వాన శ్రీ లక్ష్మీగణపతి నాట్యమండలివారు స్థానిక నాగకళామండలిలో "రోషనార" (ఛత్రపతి శివాజి) చారిత్రక నాటకాన్ని ప్రదర్శించారు.

ప్రదర్శనద్వారా వసూలుచేసిన సుమారు రెండువేల రూపాయలను వార్డు కౌన్సిలరు ద్వారా శ్రీ వేమూరి రామయ్య అగ్నిబాధితులకు అందజేశారు.

పొన్నూరులో శ్రీ ఆలపాటి త్రిశూలపాణి షష్ట్యబ్ది

పొన్నూరు, అక్టోబరు 16— వదాన్యులు శ్రీ ఆలపాటి త్రిశూలపాణి షష్ట్యబ్ది పూర్తి ఉత్సవం మూడు రోజులపాటు ఇక్కడ జరిగినది.

ఎట్టణంలోని ప్రజాహిత సంస్థలు, వ్యక్తుల తరఫున శ్రీ త్రిశూలపాణి దంపతులకు శుభాకాంక్షలను అందజేశారు.

ఆకాశవాణి

శుక్రవారం అక్టోబర్ 18

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6_00 వందేమాతరం, శుభోదయం, 6_10 భక్తిరంజని, 6_40 ఆంగ్లంలో వార్తలు, 6_45 సూక్తిముక్తావళి, 6_50 పొలంపనులు 7_00 తెలుగులో వార్తలు, 7_15 గాంధీమార్గము, 8_00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12_30 కార్మికుల కార్యక్రమం, ఫిల్మ్ సంగీతం, 1_00 తరుణీమండలి, 1_30 ఆంగ్లములో వార్తలు, 1_50 తెలుగులో వార్తలు, సా॥ 5_55 స్థానిక ప్రకటనలు, 6_00 ఆంగ్లములో వార్తలు, 6_05 ప్రాంతీయ వార్తలు, 6_15 లలితసంగీతం, 6_30 చిత్రతరంగిణి-ఫిల్మ్ సంగీతం, 7_00 తెలుగులో వార్తలు, 7_15 వంటసీమలు, 7_45 ప్రసంగం, 8_00 రసమంజరి, 9_00 ఆంగ్లంలో వార్తలు, 9_15 ఢిల్లీ నుంచి రిలే, 11_30 ఆంగ్లంలో వార్తలు, 11_35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6_30 వందేమాతరం, మంగళధ్వని, 6_40 ఆంగ్లంలో వార్తలు, 6_45 భక్తిరంజని, 7_00 తెలుగులో వార్తలు, 7_15 గాంధీ మార్గం, 7_40 స్వరవల్లరి, 7_45 సుతిమాల, 7_55 సూక్తిముక్తావళి, 8_00 ఆంగ్లంలో వార్తలు, 12_30 కార్మికుల కార్యక్రమం, 1_00 తరుణీమండలి, 1_30 ఆంగ్లంలో వార్తలు, 1_40 చిత్రసీమ, 1_50 తెలుగులోవార్తలు, సా॥ 5_55 స్థానిక ప్రకటనలు, 6_00 ఆంగ్లంలో వార్తలు, 6_05 ప్రాంతీయ వార్తలు, 6_25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం, 6_30 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7_00 తెలుగులోవార్తలు 7_15 రూపకం, 7_30 చిత్రసీమ, 8_30 లలితసంగీతం, 9_00 ఆంగ్లంలో వార్తలు 9_15 ఢిల్లీ నుంచి రిలే, 11_30 ఆంగ్లంలో వార్తలు, 11_40 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

288 మీ (1060 కిలోసై)

మ॥2_00 శాస్త్రీయసంగీత, 2_10 ఉర్దూలో వార్తలు, సా॥ 8_30 సుగం సంగీత, 9_00 చిత్రపట్టే, 9_15 ఉర్దూలో వార్తలు 9_30 ఉర్దూలో కార్యక్రమం 11_40 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6_00 వందేమాతరం, మంగళగానం, 6_40 ఆంగ్లంలో వార్తలు, 7_30 గాంధీ అంజలి, 7_55 విరామ సంగీతం, 8_00 రాగం, తానం, పల్లవి, 8_45 చిత్రగానం, 9_45 వాద్యసంగీతం: పమోలిన్, 10_30 మధురగీతం, 10_55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12_00 కార్మికుల కార్యక్రమం, 1_00 స్త్రీలకార్యక్రమం, 1_30 వాద్యగోష్ఠి, 1_45 చిత్రగానం, 5_30 సంగీత పాఠం, 6_00 విరామసంగీతం, 6_15 కార్యక్రమ వివరణ, 6_45 నేయర్ విరప్పన్ 7_30 వ్యవసాయదారులకు, 8_00 ఉర్దు, 8_45 నగర్ వళం, 9_00 ఆంగ్లంలో వార్తలు, 11_35 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6_57 వందేమాతరం, మంగళధ్వని, 7_00 తెలుగులో వార్తలు, 7_15 అంజలి గీతం, 8_00 ఆంగ్లంలోవార్తలు, మ॥ 1_30 ఆంగ్లంలో వార్తలు, 1_50 తెలుగులో వార్తలు, సా॥ 6_00 ఆంగ్లంలో వార్తలు, 6_05 మద్రాస్ ఎ వచ్చె, 7_00 తెలుగులో వార్తలు, 7_15 సంగీతమంజరి, 7_30 చిత్రగానం, 8_00 అంజలి, 9_00 ఆంగ్లములో వార్తలు, 9_15 ఢిల్లీ నుంచి రిలే, 10_30 ఆంగ్లంలో వార్తలు, 10_35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

జీవవాక్యం

పాలడిపోల వద్ద ఇక్కట్లు

విజయవాడలో పాలను కొనుక్కోవడంలోగల అవస్థ గత రెండు దశాబ్దాలలో లేదేమోనని అనిపిస్తున్నది. ప్రతి పేట లోను పాలడిపోలు ఉన్నా, సరయిన పాలు లభించకపోయినా, కాస్తలు కలిగి వుండి కూడా డిపోల దగ్గర పాలు తెచ్చుకోవడంలో ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం.

పాలడిపోల దగ్గర మనుషులు లేకపోయిన చెంబులు, సీసాలు, టిన్లు కాపలాకాస్తూ వరసవారీ పాలుతీర్చి వుండడం ఆశ్చర్యం కలిగిస్తుంది. పాల డబ్బాలు వ్యానులనుంచి డిపోల దగ్గరకు చేరగానే స్త్రీ, పురుషులు వరసవారీగా డిపోకు ఇరువైపుల తమ క్యారియర్ల స్థానాలలో నిలబడిన పిమ్మట పాలు పోయకముందే దెబ్బలాటలు ప్రారంభమవడం తంతుగా కనబడుతున్నది.

ఈ పాలడిపోల దగ్గర తిరణాల అట్టహాసంగా వుండడం నగర వాసులకు భారంగా వున్నది. స్త్రీలకు, పురుషులకు, పిల్లలకు, ఉద్యోగ దార్యత, ఇంటి పనులు, స్కూళ్ళు, కాలేజీలు ఎలావున్నా ముఖ్యంగా పాలడిపోల దగ్గర మాత్రం ఎక్కువ కాలం వృధాచేయడం చాలా ఇబ్బందిగా వున్నది. తీరా పాలడిపోల దగ్గరకు పాలు పోయించుకోవడానికి వచ్చి వర్షమనక ఎండనక గంటల తరబడి నిలుచున్న తర్వాత కాస్తు వున్నప్పటికి పాలు లభించక విరుత్సాహంతో కొంతమంది తిరిగిపోవలసి వస్తున్నది.

ప్రభుత్వంవారు ఈ విషయంలో సాధక బాధకాలను విచారించి, సీసాం వర్తతిని ప్రజలకు పాలు సరవరా చేసి ఈ బాధలను తొలగించగలరని ఆశిస్తున్నాను.

డాక్టరు నందివాడ చక్రధరరావు,
విజయవాడ, 2.

ఏలూరులో విద్యుచ్ఛక్తి సరఫరాలో అవరోధాలు

లక్ష 30 వేల జనాభాగల ఏలూరు పట్టణంలో అనేక విద్యాసంస్థలు, పరిశ్రమలు, సినిమా థియేటర్లు, వ్యాపార సంస్థలున్నాయి. అయితే, ఆ మేరకు విద్యుచ్ఛక్తి లైనులు కూడా ఎప్పుడో వేసినవి. పాపం, అందువల్ల విద్యుచ్ఛక్తి సరఫరాలో నిత్యం అనేక అవరోధాలు కలిగి ప్రజలు, పారిశ్రామికులు చాలా ఇబ్బందులకు లోనవుతున్నారు.

పురపాలక సంఘంవారు, విద్యుచ్ఛక్తి శాఖవారు ఏలూరు పట్టణంలో వున్న విద్యుచ్ఛక్తి సరవరాలోవున్న లోపాలను వెంటనే సవరించాలి. కొత్త లైనులువేయాలి. విద్యుచ్ఛక్తి దాగా సరఫరా జరగడానికి ప్రస్తుతం వున్న తెపానిటీని పెంచి ఎక్కువ ఉత్పత్తికి దోహదంఇచ్చే మిషనరీని కూడా పెంచాలి.

ములకల దేవేంద్రరావు,
అధ్యక్షులు, పట్టణ సంక్షేమ సంఘం,
ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా.

కాఫీ హోటళ్ళలో దుస్థితి

ప్రతి

క్రీడాభిరామం

ఒలింపిక్ క్రీడలు

హాకీలో మెక్సికోపై ఇండియా విజయం

మెక్సికోసిటి, అక్టోబర్ 16—

నిన్న ఇక్కడ జరిగిన ఒలింపిక్ హాకీ పోటీలో, కొత్తగా ప్రవేశించిన మెక్సికో జట్టుపై భారత జట్టు ఎనిమిది గోల్సు చేసి విజయం సాధించింది

అట ప్రథమార్థంలో లభించిన పెక్కు అవకాశాలను చేజారవిడుచు కొనట్టయితే ఇండియన్ జట్టు మరికొన్ని గోల్సు చేసి వుండేది. అప్పటికే భారతజట్టు రెండు గోల్సు చేసింది.

పూల్ "ఎ"లో స్ట్రెయిట్ ఓటమిని మెక్సికో మూడుసార్లు పొంది ది

ఈ ఒలింపిక్స్‌లో అడడానికి నాలుగు సంవత్సరాల క్రితంనుంచి మాత్రమే అసలు మెక్సికనులు ఆట ప్రారంభించారు.

ట్రాక్ ఫీల్డు ఈవెంట్స్‌లో నాలుగుసార్లు వరుసగా గెలవడంతో ఒలింపిక్స్ చరిత్రలోనే అరి రికార్డు సృష్టించారు.

వివిధ దేశాలకు స్వర్ణపతకాలు

పురుషుల 5 వందల మీటర్ల పరుగు పందెంలో ఆస్ట్రేలియాకు చెందిన రాల్ఫ్ డబుల్ స్వర్ణపతకం సాధించాడు. తన లక్ష్యాన్ని ఒక నిమిషం 44.3 సెకండ్లలో చేరుకున్నాడు.

రెట్ వెయిట్ క్లాస్ బరువు ఎత్తే పోటీలో మొత్తం 500 కిలోగ్రాముల బరువును పోలెండుకు చెందిన వాల్టెమర్ మస్జబోవ్‌స్కి ఎత్తి స్వర్ణపతకాన్ని పొందాడు. ఇరాన్‌కు చెందిన పార్విజ్ జలయ్ రజత పతకాన్ని పోలెండుకు చెందిన మేరియన్ జయన్‌నిక్కి కాంస్యపతకాన్ని పొందారు.

బ్రిటన్‌కు చెందిన డేవిడ్ హెమెర్ నాలుగువందల మీటర్ల పురుషుల పరుగు పందెంలో స్వర్ణపతకం గెల్చుకున్నాడు. 48.1 సెకండ్ల వ్యవధిలో లక్ష్యాన్ని చేరాడు.

డిస్కస్ త్రోలో అమెరికాకు చెందిన ఆల్‌ఆర్డర్ స్వర్ణపతకం సాధించాడు 212 అడుగులు అడున్నర అంగుళాల దూరం విసిరాడు.

క్రీడాకారుని ఆత్మహత్య

నూరు కిలోమీటర్ల పైకి బోటీలకు

ఒలింపిక్స్‌లోనే వివక్ష

భారతీయ శాస్త్రజ్ఞుని వివరణ

మెక్సికోసిటి అక్టోబరు 16—

భారీగా బరువుగా వుండే పశ్చిమ దేశీయులకే విజయం ఎక్కువగా లభించడానికి అనుకూలంగా ఒలింపిక్స్ ఏర్పాటు అయినాయని కార్డిఫ్‌లోని జాతీయ వైద్యకళాశాలకు చెందిన భారతీయ శాస్త్రవేత్త డాక్టర్ త్రిలోగ్ భోస్లా అన్నారు.

ఒడ్డు పొడుగూ ప్రకారం వరీ కలిసి నట్టయితే జపాన్‌కు ఎక్కువ పతకాలు లభిస్తాయని ఆ శాస్త్రజ్ఞుడు అభిప్రాయ పడ్డారు

పోటీ దారులను వారు సాధించిన విజయాలను పరిశీలించినట్టయితే "గట్టి భారీ మనిషి ఎప్పుడూ పొట్టి గట్టి మనిషిని గెలుస్తాడు" అన్న అమెరికన్ సామెతను రుజువు చేస్తున్నదని ఆయన అన్నారు.

పెక్కు మైళ్లు ఎందాలు దూకే పందాలు చాలా బరువు వుండే వాళ్ళకే అనుకూలంగా ఏర్పరచబడాయని, క్రీడా కారుల ఎత్తునుబట్టి విషయాలు మార్చాలని పారిశ్రామిక స్థాయిలో జరిగే ఇటువంటి వివక్షలను నిర్మూలించడానికి ఈ రకమైన వర్గీకరణ ఎలిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

దూకడం విసరివేయడం వంటి పోటీలలో సగటు పొడవుగాని అంతకు తక్కువ ఎత్తుగాని గల అటగాళ్ళు త్వరగా ఆలసిపోతారని అంటూ సగటు ఆసియా వాసి ఎత్తు సగటు పాశ్చాత్యునికన్న చాలా తక్కువని, నిజానికి టోక్యో ఒలింపిక్స్‌లో సగటు ఆసియా క్రీడాకారుని ఎత్తు 62.6 అంగుళాలు కాగా సగటు అమెరికన్ ఎత్తు 71.3 అంగుళాలని, 1964 లో పతకం పొందిన జపాన్ క్రీడాకారులలో బరువుగావున్న అటగాని ఎత్తు 68 అంగుళాలని. ఈ ఎత్తు అమెరికన్ జట్టులోకల్లా చాలా పొట్టివాడుగా వున్నవాని కన్న అంగుళం తక్కువని డాక్టరు భోస్లా వివరించారు.

ఇంటర్ రైల్వే ఫుట్‌బాల్ పోటీలు

సికింద్రాబాద్‌లో 28 నుంచి నవంబర్ ఆరువరకు

హైదరాబాద్, అక్టోబర్ 16—సికింద్రాబాద్‌లో ఈనెల 28 నుంచి నవంబర్ ఆరు వరకు జరగనున్న అఖిలభారత ఇంటర్-రైల్వే ఫుట్ బాల్ పోటీలలో పదకొండు జట్లు పాల్గొనగలవని తెలుస్తున్నది.

ఫైనల్ పోటీ నవంబర్ ఆరవ తేదీన జరుగుతుంది.

దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల ఫెస్టివల్ క్రికెట్ మ్యాచ్

హైదరాబాద్, అక్టోబర్ 15— రైల్వే క్రికెటేషన్ క్లబ్బు గ్రౌండ్స్‌లో జరిగిన ఫెస్టివల్ క్రికెట్ మ్యాచ్‌లో దక్షిణ మధ్య



కృష్ణా పుష్కరాల సందర్భంలో మూడవరోజున సీతానగరంలో యాత్రికులు స్నానాలు చేస్తున్న దృశ్యం

కృష్ణాజిల్లాలో క్షామ నివారణ కృషికి నిధులు

సమితులవారీ కేటాయింపుల వివరాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, అక్టోబర్ 16 —

కృష్ణాజిల్లాలో క్షామ నివారణ పథకాలకింద ప్రభుత్వం ఆమోదించి కేటాయించిన 11,76,950 రూపాయలను జిల్లాకలెక్టరు శ్రీ సి ఎస్ శాస్త్రి సమితుల వారీగా పంచారు

మైలవరం సమితిలో పంచాయతీ రోడ్లకు పంనినదిగా ముద్దాయి అమెతో చెప్పినట్టు 65 వేలు రహదారి భవన నిర్మాణాలకు 15 వేలు, చిన్న నీటి వనరుల అభివృద్ధికి 77 వేలు లక్షరూపాయలను రైతులకు తక్కావీ ఋణాలకు కేటాయించారు.

నందిగామ సమితిలో 63 వేలు రోడ్లకు 30 వేలు రహదారి భవన నిర్మాణాలకు, 75 వేలు చిన్ననాటి వనరుల అభివృద్ధికి కేటాయించారు.

కంచికచర్ల సమితిలో 62వేలు రోడ్లకు, 25 వేలు నిర్మాణాలకు, 12 వేలు చిన్న నీటి వనరులకు, రెండు లక్షల రూపాయలను రెండు సమితిలలోని రైతులకు తక్కావీ ఋణాలకు కేటాయించారు.

చిల్లకల్లు సమితిలో 60 వేలు రోడ్లకు, 45 వేలు రహదారి, భవన నిర్మాణాలకు, 50 వేలు రైతుల తక్కావీ ఋణాలకు కేటాయించారు.

గన్నవరం సమితిలో రోడ్ల అభివృద్ధికి 45 వేలు, చిన్న నీటి వనరుల అభివృద్ధికి 14 వేలు 55 వేలు తక్కావీ ఋణాలకు కేటాయించారు.

నూజివీడు సమితిలో 15 వేల రూపాయలు మంచినీటి సరఫరాకు, 20 వేలు తక్కావీ ఋణాలకు కేటాయించారు.

తిరువూరు సమితిలో 23 వేలు రోడ్లకు, పదివేల రూపాయలు మంచినీటి సరఫరాకు, 18 వేలు రహదారి, భవనవిర్మాణాలకు, 19,500 రూపాయలు చిన్ననీటి పారుదల సౌకర్యాలకు కేటాయించారు.

విస్సన్నపేట సమితిలో పదివేల రూపాయలు పంచాయతీరోడ్లకు. నాలుగువేలతో రూరల్ వాటర్ సప్లయికి. 17 వేలు రహదారులు, భవన నిర్మాణాలకు, 40 వేలలో పంటకాలవల అభివృద్ధికి 75 వేలు తక్కావీ ఋణాలకు (రెండు సమితులు) కేటాయించారు.

నందిగామ. కంచికచర్ల. నూజివీడు సమితులకు ఒక్కొక్కదానికి 500 రూపాయలు, 450 రూపాయలు గన్నవరం సమితికి కేటాయిస్తూ ఆ మొత్తాలకు విత్తనాలను కొని నాన్‌సీజన్‌లో పండలను పండించడానికి వినియోగిస్తారు.

పంచాయతీ రోడ్లకు, రూరల్ వాటర్ సప్లయికి మూడు లక్షల రూపాయలు, రహదారి భవన నిర్మాణాలకు లక్ష 50 వేలు, చిన్న నీటి వనరులకు రెండు లక్షల 25వేలు, తక్కావీఋణాలకు అయిదు లక్షలు, 1,950 రూపాయలను విత్తనాలకు జిల్లా కలెక్టరు కేటాయించడం జరిగినది.

హత్య కేసులో ముద్దాయికి యావజ్జీవ శిక్ష

బందరు, అక్టోబరు 16— కృష్ణాజిల్లా కంకిపాడులో గత మేనెల 22 వ తేదీన జరిగిన హత్య కేసును విచారించి కృష్ణాజిల్లా సెషన్స్ జడ్జి శ్రీ పి. ఎస్. ఆనంద్ ముద్దాయి కొల్లి సాంబశివరావు (25)కు యావజ్జీవ శిక్ష విధించారు.

శ్రీమతి గుడె నాగమణి (25) అనే యువతిని హత్యచేసి ముద్దాయి ఆత్మహత్యకు పాల్పడినట్టు కేసు నడిచింది.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం "ముద్దాయి కొల్లి సాంబశివరావు గుంటూరు జిల్లాలోని మంగళగిరి గ్రామానికి చెందిన వాడు. సంవత్సరంక్రితం కంకిపాడువచ్చి వడ్రంగం పని చేస్తున్నాడు. గుడె నాగమణి. ముద్దాయి మూడు నెలలుగా ఒక ఇంట్లో కాపురంవుంటూ వివాహం చేసుకుందామనే అభిప్రాయంలో వున్నారు.

"హత్యకు అయిదు రోజులకు పూర్వం దనిపోయిన నాగమణి ప్రాసిక్యూషన్ మొదటి సాక్షి ఇంట్లో అద్దెకు వుంటున్నది. ముద్దాయి కూడా ఇల్లు ఖాళీచేసి వెళ్ళిపోయాడు."

"మే నెల 20 వ తేదీన ఒకరు విజయవాడలో ముద్దాయిని కలసి నాగమణిని నాలుగు వందల రూపాయలు సంపాదించుకు

పుష్కర యాత్రికులకు హోమియో వైద్యం

విజయవాడలో ఉచిత సేవ

విజయవాడ, అక్టోబరు 6— పట్టణ హోమియోపతి వైద్య సంఘం ఆధ్వర్యాన కృష్ణా పుష్కర సందర్భంగా అరు ఉచిత వైద్యశాలలను స్థాపించారు. 24 వ తేదీ వరకు వీటిని నడుపుతారు

కెనాల్‌రోడ్డు శ్రీ తమ్మన చినదానయ్య కొట్టులో ఉచిత వైద్యశాలను ఆంధ్రప్రదేశ్ హోమియో బోర్డు సభ్యులు శ్రీ కె. చంద్రమౌళి ప్రారంభోత్సవం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద బోర్డు ఉపాధ్యక్షులు శ్రీ కవిరాజ మోహన్ ప్రారంభోపన్యాసం చేశారు.

డాక్టరు డి. లక్ష్మణరావు కోడె అప్పారావు. ఎస్. మల్లికార్జునరావు, పి. ఆర్. సిహెచ్. సూర్య ఏకాశరావు. కె. మంగమ్మ. ఎస్ టి వి వి జగన్నాథాచార్యులు. డి. నరసింహమూర్తి, ఎన్, చక్రధరరావు. ఎన్, హెచ్. శ్రీకాంతి తదితర హోమియోపతి వైద్యులు ఉచిత వైద్య శాలల అవశ్యకత గురించి మాట్లాడారు.

శ్రీ రామకృష్ణా హోమియో స్టోర్సువారు వైద్య శాలకు ఉచితంగా మందులను సరఫరా చేశారు.

ఈ ఉచిత వైద్యశాలలో 13వ తేదీ సాయంత్రానికి సుమారు నాలుగు వందల మంది ఉచిత వైద్యాన్ని పొందారు.

కడపజిల్లా భదేరిపల్లిలో లైబ్రరీ ప్రారంభం

కడప. అక్టోబరు 16— ఇటీవల భదేరిపల్లి గ్రామంలో లైబ్రరీ నెలకొల్పబడింది.

దీనిని ఆ గ్రామయువకులు ఏర్పరచారు. ఆ సందర్భంలో జిల్లా జనసంబంధ శాఖాధికారి కడప కళాశాల తెలుగు శాఖ అధికారి శ్రీ వెంకటసుబ్బయ్య మున్నగువారు హాజరయారు

అదృష్టం వరించిన నిరుపేద

మద్రాసు, అక్టోబరు 16— నగరంలో చేవలు కడిగి. బతికేలకుండా పొట్ట గడుపుకుంటూ వస్తున్న ఒక నిరుపేద విన్న అకస్మాత్తుగా తన వృత్తి మానుకున్నాడు.

చేయి అదిలేకాని దొంగాడని అవ్యక్తి ఇలా చేయడానికి బలమైన కారణం లేకపోలేదు అతనికి రాష్ట్ర ప్రభుత్వపు రాఫెల్‌లో మొదటి ప్రయిజ్ వచ్చింది. అది విన్న బంధుమిత్రులు సంతోషభరితులై అదృష్టం వరించిన అతనిని చుట్టు ముట్టి ప్రేమ బంధాలలో వుంచారు.

ఆ వ్యక్తి పేరు కన్నుదల్ వయస్సు 22 యేళ్ళు అవివాహితుడు. పేదరికం కాయ అమ్మడం టూకు టుంబాన్ని కొంత రాబడి తెస్తున్న తల్లితో అతడు జీవనం చేస్తున్నాడు.

అతనికిపుడు రూపాయిటిక్కెట్టు లక్ష రూపాయల పలువైన మొదటి ప్రయిజ్ తెచ్చి పెట్టింది. ఈ నిరుపేదచేతి టిక్కెట్టు కొనిపించిన ఏజెంటుకు కూడా ఎది వేల బోనస్ లభించింది.

పతికా పేలకులు కన్నుదల్‌ను కలుసుకొని తనకు వచ్చిన డబ్బుతో ఏమి చేయదలుస్తున్నదీ చెప్పమని అడుగగా. తృటి కాలంలో దుర్భర దారిద్ర్యం నుంచి సౌభాగ్యాన్ని అందుకొని అనందాబ్ధిలో మునిగి వున్న అతడు వ్యాపారమేదైనా చేయాలని అనుకుంటున్నట్టు జవాబిచ్చాడు

ఇక చేయడానికి పనికి వెళ్ళేది లేదని మాత్రం అతడు స్పష్టంగా చెప్పాడు.

రాజేశ్వర్ హత్య కేసులో నిందితునికి యావజ్జీవ ఖైదుశిక్ష

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 16— గత మే నెల 31వతేదీ రాజేశ్వర్ హత్యకుసంబంధించిన కేసులో అపజిల్ అనబడే సెక్ ఔచెన్ అహ్మద్‌కు చీఫ్ సిటీ మేజస్ట్రేట్. ఎడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ కె. కామేశ్వరరాజు యావజ్జీవ కారాగారవాసశిక్ష విధించారు.

రాజేశ్వర్ హత్య మూలంగా నగరంలో మూడు రోజులపాటు మత కల్లోలం చెలరేగింది.

నిందితుడు హత్య గావింపబడిన వ్యక్తి మధ్యవున్న వ్యక్తిగత శత్రుత్వం వల్లనే ఈ హత్య జరిగిందని ప్రాసిక్యూషన్ వారు వాదించారు.

లంచం పుచ్చుకున్నాడన్న ఆరోపణపై రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌పై చర్య

హైదరాబాద్. అక్టోబర్ 16— పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు గ్రామంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ వి. వి. ఎస్. గోపాలరాజు రైతులవద్ద నుంచి 200 రూపాయలు లంచం పుచ్చుకుంటున్నాడన్న ఆరోపణపై విజయవాడ అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నట్టు ఇక్కడ విడుదలయిన ఒక ప్రకటన తెలియజేస్తున్నది.

ఎగుమతి సౌకర్యాల పెంపుదల

హెచ్. ఎం. టి. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎం. పాటిల్ సూచన

హైదరాబాద్, అక్టోబర్ 16. మార్కెట్ పరిశోధన, పెద్ద ఎత్తున అమ్మకం, అఫ్టర్ సేల్స్ సర్వీసు విధానాల ద్వారా భారతీయ ఉత్పత్తులను విదేశాలలో అమ్మడాన్ని బ్రహ్మాండమయిన ఉద్యమంగా ప్రారంభించాలని హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎం. పాటిల్ విన్న ఇక్కడ సూచించారు.

పరిపాలనా సిబ్బంది కళాశాల వద్ద నిర్వహించబడుతున్న మార్కెటింగ్ మేనేజిమెంట్ నాలవ కోర్సులో పాల్గొంటున్న వారి నుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ పాటిల్ స్వదేశంలో గిరాకీ తక్కువగా వున్నపుడు ఇంజనీరింగ్ వస్తువుల వంటి వాటి ఎగుమతి సౌకర్యాలను పెంచాలని సూచించారు

అంతర్జాతీయ ఆర్య మహాసభలు

హైదరాబాద్‌లో నవంబర్ నెలలో ఏర్పాటు

హైదరాబాద్. అక్టోబరు 16— పదవ అంతర్జాతీయ ఆర్య మహాసభలు హైదరాబాద్‌లో నవంబరు ఎనిమిది నుంచి పదవ తేదీ వరకు జరుగుతాయి.

మారిషస్ హైకమిషనర్ శ్రీ వీరేంద్ర పుర్గాదుంజి సభలను ప్రారంభిస్తారు.

ఈ సభలతోపాటు గోరక్ష సమ్మేళన్ కూడా నవంబరు పదవ తేదీ జరుగుతుంది. దీనికి పూరీ శంకరాచార్యులవారు ప్రారంభోత్సవం చేస్తారు.

సభలు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరుగుతాయి. ఈ సభా స్థలానికి "వినాకయరావు నగర్" అని నామకరణం చేస్తారు.

హైదరాబాద్‌లో కేంద్ర ఉద్యోగుల ప్రదర్శనలు

హైదరాబాద్, అక్టోబర్ 16— కేంద్ర ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వ ప్రతికూల చర్యల వ్యతిరేక వార సందర్భంగా విన్న రెండవరోజున బ్రహ్మాండమయిన ఊరేగింపు, బహిరంగసభ జరిపారు.

బహిరంగసభలో పాల్గొన్న వక్తలు సస్పెన్షన్ ఉత్తరువుల రద్దు. యూనియన్ల గుర్తింపు పునరుద్ధరణ, తమ కోర్కెల గురించి సంప్రతింపులు జరగాలని కోరారు.

తొమ్మిదిమంది ఉద్యోగులు రెండవ రోజున కూడా నిరశనదీక్ష కొనసాగించారు.

విపణివీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, అక్టోబరు 16—

వెండి 1 కిలోగ్రామ్	565.00
10 గ్రాములు	5.70

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	400.00
పాలకొల్లులో	390.00
అమలాపురంలో	370.00

ధాన్యం (కొత్తవి)

అక్కుపట్టు	51.50
నెంబర్లు	—

బియ్యం (కొత్తవి)

అక్కుపట్టు	105.00
నెంబర్లు	110.00

అపరాలు

కందులు	—
మినుములు	120.00
పెసలు	106.00
శనగలు	97.00
వేరుశనగ నూనె	374.20

మద్రాసు

మద్రాసు, అక్టోబరు 16—
(ఓపెనింగ్)

వేరుశనగపప్పు	145.00
వేరుశనగ నూనె	350.00
వేరుశనగ విండి	43.00
ఆముదం నూనె	280.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, అక్టోబర్ 16—

శ్రీ కె. జయప్రకాష్ రావ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా ఉన్నాయి. ఫోన్ : నెం. (43989)

(ధరలు 100 కె. జి. లకు)

తెల్ల జొన్నలు	100.00 110.00
పట్టి జొన్నలు	68.00 75.00
పచ్చ జొన్నలు	75.00 82.00
పసుపు	390.00 425.00
కందులు	118.00 120.00
చిన్న కందులు	100.00 110.00
ఎర్ర కందులు	115 00 120.00
పెసలు	108.00 112.00
మినుములు	100.00 105.00
శనగలు	90.00 95.00
ఉలవలు (నల్లవి)	100.00 110.00
బెల్లం	145.00 170.00
నల్లబెల్లం	65.00 76.00
తెల్లబెల్లం	66.00 68.00
మొక్క జొన్నలు	55.00 56.00
మిరపకాయలు	190.00 230.00
చింతపండు	110.00 210.00
ఉల్లిగడ్డలు	54.00 60.00
గోధుమలు (పర్‌బతి)	135.00 140.00
మక్క గోధుమలు	— —
కుసుమలు	85.00 90.00
నువ్వులు	170.00 200.00
ఇలాతిపలుకులు(పెద్దవి)	200.00 205.00
ఆముదాలు	108.00 110.00
వత్తి గింజలు	65.00 180.00
పెద్ద కందిపప్పు	170.00 172.00
చిన్న కందిపప్పు	145 00 150.00
మినప్పప్పు	155.00 160.00
పెసరపప్పు	150.00 152.00
శనగపప్పు	110.00 112.00
వేరుశనగ పప్పు	140.00 165.00
దనియాలు	100.00 132.00
ఇలాతికాయ (కొత్తది)	46.00 50.00



శుభవార్త

కిరణ్ డీసెల్ ఇంజన్ దీనికీ మిగతావాటికీ తేడా ఏమిటి?

క్రిషి డీసెల్ ఇంజన్ పనిచేసేతీరులోనే ఆ తేడా ఉంది. అది పైకు ఒకటి రెండురోజుల వాడకంతోనే తెలుస్తుంది. స్టార్టింగ్ ట్రబుల్‌కాని, కీరింగులు వెడతంకాని, బాయ్యిలు అట్టే అరగడం తరగడంకాని జరగదు. ఎలాంటి శబ్దం కలగకుండా మీ అవసరాలకు అదుకొని అతి నమ్మకంగా పనిచేస్తుంది.

క్రిషి డీసెల్ ఇంజన్ ఉత్తమ తరగతి ఇంజన్లతో పోల్చి చూడవచ్చు! మా ప్రతి ఇంజన్ ఫ్యాక్టరీనుండి విడుదల చేయకముందే ఒకటికి పదిసార్లు సూక్ష్మాతి సూక్ష్మంగా పరిశీలించబడుతుంది. అది నిరాటంకంగా పనిచేయగల సమర్థవంతంగా నిర్మించబడింది. నేడే క్రిషి డీసెల్ ఇంజన్ కొనండి. దాని పత్రములను మీరు పొందండి!

క్రిషి ఇంజన్స్ (ప్రైవేట్) లిమిటెడ్
ఇంటస్ట్రియల్ ఎస్టేట్, పనశ్వనగర్
హైదరాబాదు-18 (ఆం. ప్ర.)

Kiron

ఆంధ్రప్రదేశ్ డీలర్లు : మెసర్స్ రాయలసీమ ఏజన్సీస్, సుబాష్‌రోడ్డు, అనంతపూర్. * మెసర్స్ వెంకటేశ్వరి ఏజన్సీస్, బద్వేల్, కడపజిల్లా. * మెసర్స్ శ్రీ దుర్గా ట్రాక్టర్ వర్క్స్, 8/8 అల్‌మోస్ పేట, కడప. * మెసర్స్ కిసాన్ ప్రెడింగు కార్పొరేషన్, కెనాల్‌రోడ్డు. పాలకొల్లు. * మెసర్స్ శ్రీ లక్ష్మీ ప్రెడింగు కార్పొరేషన్, స్టేషన్‌రోడ్డు, గుంటూరు. * మెసర్స్ మహాలక్ష్మి గణేష్ ఇంజనీరింగు కం., స్టేషన్‌రోడ్డు, గుంటూరు. * మెసర్స్ విజయ ఎలక్ట్రికల్స్, స్టేషన్‌రోడ్డు ఖమ్మం. * మెసర్స్ వన ఇండస్ట్రియల్స్,(ప్రై) లి. ఇండియన్ ఆయిల్ కం., ఎదురుగా, కర్నూలు. * మెసర్స్ వన ఇండస్ట్రియల్స్(ప్రై) లి. వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా. * మెసర్స్ శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగు కం. సిద్దిపేట, మెదక్‌జిల్లా. * మెసర్స్ రవి ఇంజనీరింగు అండ్ రేడియో ఏజన్సీస్, మెయిన్‌రోడ్డు, సూర్యాపేట, నల్లగొండజిల్లా. * మెసర్స్ క్రిష్ణా ఎలక్ట్రికల్ స్టోర్సు, పాటిల్ సర్కిల్, స్టేషన్ రోడ్డు, నిజామాబాదు. * మెసర్స్ రంగారెడ్డి టీమ్‌రెడ్డి, దేవిరోడ్డు, నిజామాబాదు * మెసర్స్ విజయా ఎలక్ట్రికల్స్, జె. పి. రోడ్డు, వరంగల్. * మెసర్స్ ఈశ్వరలాల్ అండ్ బ్రదర్స్, మెయిన్‌రోడ్డు, అదిలాబాదు. * మెసర్స్ వెంకటేశ్వర అండ్ కం. C/o శ్రీమతి జవ్వాజి నాగరత్నం క్లాత్ మర్చంట్, అశోక్‌రోడ్డు, అదిలాబాదు. * మెసర్స్ మదనపల్లి కిసాన్ కార్పొరేషన్, చిత్తూరు బస్‌స్టాండు, మదనపల్లి, చిత్తూరు జిల్లా. * కె. శివరామ కృష్ణయ్య నెల్లూరురోడ్డు, మైదకూర్, కడపజిల్లా, * మెసర్స్ రాఘవేంద్రస్వామి అండ్ కం. కల్వకుర్తి మహబూబ్‌నగర్ జిల్లా. * వినాయక్ రావు కామ్‌లే, ఉద్వాల్, మహబూబ్‌నగర్‌జిల్లా, * ఉప్పల శ్రీశైలమ్, సూర్యాపేట; నల్లగొండజిల్లా. * మెసర్స్ పరగొండ్ల లక్ష్మీనారాయణ అండ్ జి. వెంకటయ్య. నల్లగొండ. * మెసర్స్ జయప్రకాష్ ఇంజనీరింగు కం. 8/387 స్టేషన్ రోడ్డు, వరంగల్.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor Narla Venkateswara Rao.